జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 29 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 272 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

- ఆప్‌కే ఆ కీలక మైనార్టీ నేత మద్దతు!
- కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది.
- తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం

12

## ఎక్స్ పీరియం పార్క్ బాగా నచ్చింది

- ఇక్కడ షూటింగ్ చేస్తా : మెగాస్టార్ చిరంజీవి
- ఎక్స్ పీరియం పార్క్ హైదరాబాద్‌కు తలమణికంగా మారుతుంది
- రామ్‌దేవ్ 2000 సంవత్సరంలో మొదలు పెట్టారు

2

## వన్ ట్రిలియన్ ఎకానమీగా

# తెలంగాణ

### విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం



- పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించింది
- ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లో ప్రజల విశ్వాసాలను చూరగొన్నాం
- ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమతో ఒప్పందం కోసం ముందుకు వచ్చాయి
- రాష్ట్రంలోని యువతకు ఈ ఒప్పందాల ద్వార ఉపాధి దొరుకుతుంది
- తెలంగాణ ఆర్థిక స్థితిని దెబ్బకొట్టేందుకు ఎందరో ప్రయత్నిస్తున్నారు
- కానీ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించడం గర్వించదగ్గ విషయం
- దావోస్ పర్యటనపై సీఎం రేవంత్

ప్రజాజ్యోతి హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల రాకపై సీఎం రేవంత్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. తన దావోస్ పర్యటన గురించి సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం మంత్రులతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెట్టుబడుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘన విజయం సాధించిదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లో ప్రజల విశ్వాసాలను చూరగొన్నామని సీఎం అన్నారు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమకు అప్పగించిన భాద్యతను తాము నిర్వహిస్తున్నామన్నారు. దావోస్ పర్యటనలో ఎన్నడూ - మిగతా12లో



## ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

- పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం
- టెంపుల్ ఎకో హెల్త్ టూరిజం వెనకబడుతోంది
- అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.

ప్రజాజ్యోతి హైదరాబాద్

తెలంగాణలో టెంపుల్ ఎకో హెల్త్ టూరిజం వెనకబడుతోందని. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్ అన్నారు. దేవాలయాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. రాష్ట్రంలో వెయ్యి స్తంభాల గుడి, రామప్ప, - మిగతా12లో

## రేవంత్‌రెడ్డి దృష్టిలో మోసం చేసుడు కూడా చారిత్రాత్మకమే



- నల్లగొండ రైతు ధర్నాలో కేటీఆర్..
- సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండు
- అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదు

ప్రజాజ్యోతి హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు పెద్దపెద్ద మాటలు చెప్పిండని, అధికారంలోకి వచ్చినంక ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నల్లగొండ రైతు ధర్నా లో మాట్లాడిన కేటీఆర్.. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కారు అట్టర్‌ప్లాప్ అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఏ ఊర్లో - మిగతా12లో

## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

- 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారు
- ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉంది
- చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది

12



## హైదరాబాద్‌లో మరో 2 హైటెక్ సిటీలు

### హైటెక్ సిటీ తరహాలోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయం
### పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామని భరోసా



ప్రజాజ్యోతి హైదరాబాద్

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌లో రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. - మిగతా2లో




## భారత మత్స్యకారులపై శ్రీలంక నేవీ కాల్పులు

- ఐదుగురు భారత మత్స్యకారులకు గాయాలు
- అరెస్టు నుంచి తప్పించుకునేందుకు యత్నిస్తుండగా ఫైరింగ్
- శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌కు భారత విదేశాంగ శాఖ సమన్లు

2

## 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమే లక్ష్యం



- ఒలింపిక్స్ నిర్వహణతో భారత క్రీడా రంగం కొత్త శిఖరాలకు
- 38వ జాతీయ క్రీడల ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ
- ఒలింపిక్స్ నిర్వహణ ద్వారా భారత్‌లో క్రీడా రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తుంది
- ఒలింపిక్స్ ఎక్కడ జరిగినా అన్ని రంగాలు పుంజుకుంటాయి.
- దేశంలోని అథ్లెట్లు, క్రీడాకారుల సామర్థ్యాలను పెంచడంపై మేం ఫోకస్ పెట్టాం

2

## రాష్ట్రానికి ఈసారైనా

# కొత్త రైళ్లు వచ్చేనా?

### కేంద్ర బడ్జెట్‌పై సర్కార్ గంపెడాశలు!
### రైల్వేలకు సంబంధించి ఎన్ని నిధులు ఇస్తారో అని ఎదురుచూపులు

ప్రజాజ్యోతి హైదరాబాద్

ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ బడ్జెట్‌లో రైల్వేకు చేసే కేటాయింపుల్లో రాష్ట్రానికి ఏ మేరకు నిధులు ఇస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ప్రతిపాదనల్లో ఉన్న కొత్త రైల్వే మార్గాలు, రైళ్లు, అదనంగా లైన్ల నిర్మాణానికి రూ. 83,543 కోట్లు అవసరం అవుతుంది. ఇవి కాకుండా మరిన్ని రైళ్లు, ప్రాజెక్టులను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగానే కోరుకుంటోంది. బడ్జెట్‌లో తెలంగాణ - మిగతా2లో





## వరల్డ్ రిచెస్ట్ పార్టీగా బీజేపీ

- ప్రపంచంలోనే అత్యంత ధనిక పార్టీగా బీజేపీ
- కాంగ్రెస్‌కు వచ్చింది రూ. 857 కోట్లే: ఈసీ
- 2022-23లో చేసిన ఖర్చు రూ. 1,092 కోట్లు కంటే ఇది 60 శాతం ఎక్కువ
- బీజేపీకి 2023-24లో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ. 1,685.69 కోట్లు మేర విరాళాలు

2

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- తొలి విడత 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి
- ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు



12

# మాది ప్రజా శ్రేయస్సుకోరే ప్రజా ప్రభుత్వం.

**అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షే మ పథకాలను చేరు స్తాం**

**ఒకే రోజు నాలుగు సంక్షేమ ప థ కాలను ప్రారంభించిన ము ఖ్యమంత్రికి, మంత్రులకు ధన్య వాదాలు**

**ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలుచేస్తున్న ప్రభుత్వం మాది**

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**నాలుగు సంక్షేమ పథకాలు ప్రా రంభించడం పై మావలమండ ల కేంద్రంలో సంబరాలు**

**సీఎం, మంత్రుల చిత్ర పటాల కు పాలాభిషేకం**





**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్ర జాపాలనలో నేటినుంచి నా లుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్న సంద ర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ కి సాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ శ్రేణులతో కలి సి సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శా ఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదా లు తెలిపారు. మావల మండ ల కేంద్రంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు హాజరై ప్రభుత్వ పథకా ల పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అంతకుముందు ట్రాక్టర్ పై భారీ ర్యాలీగా వ్యవసా య క్షేత్రానికి చేరుకొని వేడుక ల్లో పాలుపంచుకోవడం జరి గింది. కార్యక్రమంలో రైతులు ఎంబడి రమేష్, పి.గంగారెడ్డి, వెంకట్ రెడ్డి , రెండ్ల రాజన్న, అట్ల గోవర్ధన్ రెడ్డి, చిలుకూరి రమేష్ రెడ్డి, అల్లూరి శేఖర్ రె డ్డి, కుదురుపాక సురేష్ కుమా ర్, అల్లూరి ప్రకాష్ రెడ్డి, మర్సు కొల సుదర్శన్ , కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, యువజ న జిల్లా ఉపాధ్యక్షులు వేము ల నాగరాజు, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు మర్సుకో లా గౌతమ్, ఎండి ఇర్ఫాన్ (మై నార్టీ లీడర్ ),ఎస్కె అలీమ్ ఖా న్, సము, ఫెరోజ్ ఖాన్, అజీ మ్, హబీబ్, సర్దార్, ఎండి అ ఫ్సర్ , సమీ ఉల్లా ఖాన్, ఎస్కె రహీమ్, వెంకటేష్, రమేష్, ఉ షన్న తదితరులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రె డ్డి మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు నేటి నుండి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమచేయ డం జరుగుతోందన్నారు. ఇంది రమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమి లేని నిరుపేదల కు సంవత్సరానికి 12,000 ఆ ర్థిక సహాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందున వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తె లిపారు. గత పదేళ్లలో ఒక్క రే షన్ కార్డు కూడా మంజూరు చే యకుండా బిఆర్ఎస్ సర్కార్ కాలయాపన చేసిందని అన్నా రు. ప్రభుత్వం వచ్చిన ఏడాది లోపే ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు లక్ష్యంగా ప్రజా ప్రభు త్వం పనిచేస్తోందన్నారు. అర్హు లైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఆత్మీయ భరో సా, ఇందిరమ్మ ఇళ్లు మంజూ రు చేయడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు ఎన్ని మాయమాటలు చెప్పిన క్షేత్ర స్థాయిలో ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదని, తమ ప్రభుత్వం పై పూర్తి నమ్మకంతో ఉన్నారని గుర్తుచేశారు. రైతు లకు రైతు భరోసా అమలు చే సినట్లే పేదలకు ఇందిరమ్మ ఆ త్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రక టించడం పట్ల ఆదిలాబాద్ జి ల్లా ప్రజానీకం తరఫున ము ఖ్యమంత్రికి ధన్యవాదాలు తె లుపుతున్నట్లు వెల్లడించారు.

## సీపీఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలి




టిఎస్ సి పి ఎస్ ఈ ఆదిలా బాద్

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజాజ్యోతి):** ఇటీవలఆర్థిక శాఖ, కేంద్ర ఆర్థిక శాఖ యూని ఫైడ్ పెన్షన్ విధా నం పై జారీ చేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ జిల్లా,మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎం ప్లాయిస్ యూనియన్ ఆధ్వ ర్యంలో నిరసనలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షు లు కాంబ్లే విజయ్ కుమార్, ప్ర ధాన కార్యదర్శి తౌటం నవీన్ మాట్లాడుతూ సి పీ ఎస్ ను ర ద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధ రించాలని గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పు డు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యుపిఎస్ విధానం తీసుకురావడం ప్రజా స్వామికమని,ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉం దే తప్ప, ఈ విధానంలో ఉద్యో గ ఉపాధ్యాయ, కుటుంబ సా మాజిక భద్రత కోణం లేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన స ర్వీస్ కాలంలో జమ చేసిన ప్ర తినెల బేసిక్ ప్లస్ డి ఏ లో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బ దిలీ చేసిన తర్వాతనే ఉద్యోగి కి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అనేది అత్యంత దారుణమైన చర్య అని, దీన్ని సిపిఎస్ ఉ ద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతి రేకి స్తున్నామని తెలిపారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు కంట్రిబ్యూ షన్ లేకుండా పెన్షన్ అనేది రా జ్యాంగం కల్పించిన హక్కు అ ని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో టి ఎస్ సి పి ఎస్ ఈ యు జిల్లా నాయకులు చిలుక సతీ ష్, ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగోబా జాతర సందర్భంగా 31న విద్యా సంస్థలకు సెలవు



జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజాజ్యోతి):** గిరిజనుల ఆరాధ్య దైవం నెల కొని ఉన్న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్. నాగోబా జాతర సందర్భంగాఈ నెల 31న ప్రభుత్వ, ప్రయివేట్ వి ద్యాసంస్థలకు సెలవు దినం గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రక టించారు. జనవరి 31న ప్రక టించిన సెలవును మార్చి 8వ తేదిన యదావిధిగా విద్యా సంస్థలు పనిచేస్తాయని ఆయ న ఆ ప్రకట నలో తెలిపారు.

## ఆదిలాబాద్ ఎంపీపీ కుంభ మేళా గంగాజలం



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ కి కుంభమేళా గంగా జలాన్ని స నాతన హిందూ ధర్మ ప్రచార సమితి ఆదిలాబాద్ వారు కల సి అందజేశారు. ఉత్తర ప్రదేశ్ లోని నదుల నుండి తెచ్చిన నీటిని ఎంపీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నగేష్ మాట్లాడుతూ 140 సం.లకు ఒకసారి వచ్చే మహ కుంభ మే ళ కోట్లాది హిందువులకు పవి త్రమైంది అని అన్నారు. సనా తన ధర్మ సమితి అదిలాబాద్ వారు అక్కడి పవిత్ర జలాన్ని పట్టణ వాసులకు అందించడం ఎంతో అభినందనియమని అన్నారు.ఈ కార్యక్రమంలో తామ్సి మాజీ జడ్పటిసి సభ్యు లు తాటిపెల్లి రాజు, వెంకట స్వామి తో పాటు సనాతన హిందూ ధర్మ సమితి నాయకు లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఖాందేవ్ జాతర




**నార్నూర్ జనవరి 28(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో పుష్యమాసం సందర్భంగా ప్రారంభమైన ఖాందేవ్ జాతర మంగళవారం తో ముగిసింది.వివి రాష్ట్రాల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు యువకులు యువతులు, చిన్నారులు తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జాతరలో వివిధ దుకాణాల వద్ద సామగ్రి కొన్నారు.రంగుల రాట్నం వద్ద చిన్నారుల సందడి నెలకొంది.ఆలయం హుండీ లేకింపు.. మంగళవారం ఆలయ కమిటి సభ్యులు మండల కేంద్రంలోని ఖాందేవని ఆలయంలో ఆలయం హుండీ లెక్కింపు చేశారు.బజార్ ఆదాయం రూపాయలు 221801 వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యుడు తోడసం నాగోరావ్ తెలిపారు

## కాత్లే శ్రీదర్ బృందానికి అరుదైన గౌరవం

**ప్రపంచ గిన్నీస్ రికార్డు లో చోటు**

**సకళ కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీదర్**






**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజా జ్యోతి):** ప్రపంచ గిన్నిస్ రికార్డులో ఆది వాసి సకల కళ డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందానికి అరుదైన గౌర వం దక్కింది.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘానికి ప్రపంచ గిన్నిస్ రికా ర్డులో స్థానం లభిం చిందని ఆ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లె శ్రీదర్ తెలిపారు. ఈ సందర్భం గా ఆదివాసి సకల కళ సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మా ట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ లో నిర్వహించిన జయ తి జ య మామ భారతం అనే కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్రం త రఫున తమ బృందానికి అవకా శం రావడం, అలాగే ప్రపంచ గిన్నిస్ రికార్డులో స్థానం దక్క డం తమ అదృష్టమని భావిస్తు న్నామని పేర్కొన్నారు. అలాగే దేశ నలుమూలల నుండి అనే క ప్రాంతాల నుండి కళా కారు లు రావడం తమాతో కలవడం తామంతా కలిసి నృత్యం చే యడం ఎంతో సంతోషంగా ఉం దని, ఈ కీర్తిని తమకు దక్కించి న భారత సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, సాంస్కృతిక శాఖ సెక్రెటరీ అరు నిష్ చావ్లా, సంగీత్ నాటాక్ అకాడ మీ డాక్టర్ సంధ్యారాణి, లకి ధన్యవా దములు తెలిపా రు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వ హించినకార్యక్రమంలో ఢిల్లీలో మారు మూల ప్రాం తమైన మా ఆదిలాబాద్ జిల్లా నుండి తాము రావ డం నెల రో జులపాటు ఉండడం విశేష పూర్వకంగా ఇక్కడ ప్రద ర్శన చేయడం మాకు చాలా సంతో షంగా ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గం గారం, నాగేష్, భాస్క ర్,లక్ష్మ ణ్, సంజీవ్, సందీప్, సాగర్, పరుశురాం, శ్రీకాంత్, ప్ర కాష్, గోవింద్ రావ్,గంగారం,విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నా రు.

## జర్నలిస్టుల సమస్యల కోసం నిరంతర పోరాటం.




**కొమరం భీమ్ టి యు డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహే మాన్.**

**బెజ్జూర్ జనవరి28(ప్రజాజ్యోతి):**జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం చేస్తామని టి యుడ బ్ల్యూజే జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహేమాన్ అన్నారు. మంగళవారం బెజ్జూర్ మండల కేంద్రంలో జర్నలిస్టులకు టియుడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్య క్రమం నిర్వహి ంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం కృషి చేస్తామన్నారు. జర్నలి స్టుల సమస్యల కోసం టియుడబ్ల్యూజే ముం దుండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు ప్రకాష్ గౌడ్, టియు డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్, జర్నలిస్టులు శ్రీరామ్ మోహన్, క నికుట్లశ్రీనివాస్, జోగ్రిగలశ్రీనివాస్, భోగ ప్రశాంత్, చాకటి శ్రీధర్, దామోదర్, జావిద్ అలీ, మిలింద్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఏర్పాటు సందర్భంగా సెమినార్



**పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ**


**విద్యార్థులకు అవగాహన కల్పించిన అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క**

**బెల్లంపల్లి, జనవరి 28(ప్రజాజ్యోతి) :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు మంగళవారం ఉదయం పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కూనురాజుల సమ్మక్క "భారత ప్రభుత్వం మొట్టమొదటిసారిగా 28 జనవరి 1950 నాడు సుప్రీంకోర్టును ఏర్పాటు చేసిన సందర్భాన్ని పురస్క రించుకొని విద్యార్థులకు సుప్రీంకోర్టు అంశంపై అవగాహన సదస్సు (సెమినార్) ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. విద్యార్థులు సుప్రీంకోర్టు మీద ఉన్నటువంటి ప్రశ్నలను అడిగి నివృత్తి చేసుకున్నారు. భారత రాజ్యాంగం ద్వారా కోర్టు వ్యవహారాలు చట్టాలు శాసనాలు పూర్తిస్థాయి అంశాలు సుప్రీంకోర్టు వ్యవహారాలలో నిక్కచ్చిగా పనిచేస్తాయని విద్యార్థులకు పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు కూనిరాజుల సమ్మక్క సూచించారు.

సెమినార్లతో విద్యార్థులకు మేలు... సుప్రీంకోర్టు విధివిధానాలు చట్టాలు తదితరు అంశాల గురించి సెమినార్లు నిర్వహించడం విద్యార్థులకు ఎంతగానో మేలు చేస్తాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ముఖ్యంగా నిత్య వ్యవహారంలో భాగమైన చట్టాలు, హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు మిగతా సబ్జెక్టుల వారు కూడా ఇట్లాంటి మంచి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల ప్రయోజనార్థం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కూనురాజుల సమ్మక్క, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ ని అవ మానించడం అంటే తెలంగాణ ప్రజానీకాన్నిఅవమానించడమే

**టి పి సి సి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల**



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజాజ్యోతి):** కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అ వమానించడం అంటే తెలంగా ణ ను అవమాన పరచడమే నని టి పిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ భత్తుల రమేష్ అన్నారు.ఇటీవల జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుక ల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్ర కటించిన పద్మశ్రీ అవార్డుల్లో తె లంగాణ కు అన్యాయం చేసి ప్రజా యుద్ధనౌక గద్దర్ కి పద్మ శ్రీ ఇ వ్వండి అని కోరితే కేంద్ర మంత్రి అయిన తెలంగాణ వ్య క్తి బండి సంజయ్ గద్దర్ పైన అ నుచిత వ్యాఖ్యలు చేస్తూ గద్ద ర్ బిజెపి నాయకులను చం పాడు అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాద ని తెలంగాణ ఉద్యమాన్ని ఐ క్యం చేసి తెలంగాణ ఆవిర్భా వం కోసం తన ఆట మాటల తో తెలంగాణ సాధించిన ప్ర ముఖ వ్యక్తి పైన ఇలాంటి వ్యా ఖ్యలు చేసినందుకు బండి సం జయ్ వెంటనే క్షమాపణ చె ప్పాలని, లేనియెడల ఉద్యమి స్తామని నేడు బోథ్ లో నిర్వ హించిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం జరి గింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ సీనియర్ నాయకులు గడ్డల నారాయణ, ఇదాప్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్.. లక్ష్మీ కావేరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత కంటి శిబిరం




**నిర్మల్ టౌన్ జనవరి,28 (ప్రజా జ్యోతి):** జాతీయ భద్రత మాసో త్సవాల సందర్భంగా నిర్మల్ ఆ ర్టీసీ డిపోలో మంగళవారం నిర్మ ల్ లైన్స్ క్లబ్ మరియు లక్ష్మి కావే రి కంటి ఆసుపత్రి ఆధ్వర్యములో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేశారు.డా.రామకృష్ణ, డా.రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుంది.మానవ శరీరములో అన్ని అవయవాలకంటే కళ్ళు చాలా ముఖ్యమయినవి,ముఖ్యంగా ఆర్టీసీ డ్రైవర్ కు కళ్ళు బాగుంటేనే ఎదురుగా వెళ్తున్న వస్తున్న వాహనాలు స్పష్టంగా కనబడతాయని దూరపు చూపు దగ్గర చూపు బాగుండాలని అవసరమయిన పైంట్ కు సంబందించిన కళ్లద్దాలు వాడాలని సూచించారు.సుమారు 81 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు చేశారు.కంటికి సంబందించిన మందులు అందచేశారు.ఈ కార్యక్రమములో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్లు ఐ. రాజశేఖర్,నవీన్ కుమార్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చంద్రమోహన్,సెక్రటరీ శ్రీనివాస్ యాదవ్,ట్రెజరర్ లక్ష్మి నారాయణ గౌడ్, ప్రోగ్రామర్ శంకర్ రావు, డా.రామకృష,డా.రవికుమార్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ మున్సిపల్ స్పెష ల్ ఆఫీసర్ గా ఐటిడిఎ పిఓ కుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 28, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ మున్సిపల్ స్పె షల్ ఆఫీసర్ గా ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా నియ మితుల య్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ము న్సిపల్ పాలకవర్గం కాలపరి మితి పూర్తి కావడం తో కొత్త పాలకవర్గం నియమించే వరకు స్పెషల్ ఆఫీసర్ల ను నియమిం చింది. ఈ మేరకు ఉట్నూర్ ఐటిడిఏ ప్రా జెక్టు అధికారిగా పనిచేస్తున్న కుష్బూగుప్తా కు అదిలాబాద్ మున్సిపల్ ప్రత్యే క అధికారిగా అదనపు బాధ్య తలను అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మే రకు సోమవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మున్సిప ల్ కార్యాలయంలో ప్రత్యేక అ ధికారిగా కుష్బూ గుప్తాభాద్య తలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆదిలాబాద్ మున్సిప ల్ కార్యాలయం సిబ్బంది కు ష్బూగుప్తాకు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలియజే శారు.

# జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు




**ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు**

**అలంపూర్, జనవరి (ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన శ్రీ జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, ఈవో పురేందర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి మూడో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా 30వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు బాల శ్రీ బ్రహ్మేశ్వర స్వామి వారి ఆనతి స్వీకరణ, ఋత్విక్ వరుణము, మహా కలశ స్థాపన మొదలగు పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని చైర్మన్, ఈవో తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడో తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి మహా పూర్ణాహుతి, శ్రీ జోగులాంబ దేవి నిజరూప దర్శనం, సహస్ర ఘట్టాభిషేకం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి వార్ల శాంతి కల్యాణోత్సవం కార్యక్రమం కొనసాగుతుందన్నారు. అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని చైర్మన్, ఈవో కోరారు.

# మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:**నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) క్యాలెండర్స్ లను మంగళవారం ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్రాంతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యరంగంలో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల విభాగాలే ముఖ్యమని అన్నారు. రోగుల మలమూత్రాలు ఎత్తిపోస్తూ ఆసుపత్రి పరిశుభ్రతకు కార్మికులు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని అన్నారు. కార్మికులు బాధ్యతయుత విధులు నిర్వహించాలని సూచించారు.ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ ఆసుపత్రి బ్రాంచ్ నాయకులు రవి మాట్లాడుతూ కార్మికులకు దాదాపు నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని దీనితో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనక కార్మికుల పెండింగ్ వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి కార్మికులు,రవికుమార్,అనురాధ,కృష్ణవేణి లలిత,భారతమ్మ,సకీనా,సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 11.40 క్వింటాళ్ళు,రూ.1,14,000/- నల్ల బెల్లం పట్టివేత:సిఐ శివ శంకర్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28:**వాహనాల తనిఖీల్లో 11.40 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టుకోవడం జరిగిందని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి సమయంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్సై వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గుర్మిత్కల్ నుండి మహబూబ్నగర్ వెళ్తున్న బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో నల్ల బెల్లం ఉన్నట్టు గుర్తించి విచారించగా కిరణ్, రాజు అనే వ్యక్తులు గుర్మిత్కాల్లోని హనుమాన్ నాయక్ అనే వ్యక్తి వద్ద బెల్లం కొనుగోలు చేసి మహబూబ్నగర్ తీసుకెళ్తున్నామని తెలిపారు. అట్టి నల్ల బెల్లం 38 బ్యాగ్ లు,11.40 క్వింటాళ్ల ఉండగా వాటి విలువ 1,14,000/- రూపాయలు ఉంటుందని నల్ల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహన డ్రైవర్ కిరణ్ పట్టుకొగా రాజు పారిపోయాడని తెలిపారు.అట్టి వాహనాన్ని సీజ్ చేసి బెల్లం అమ్మిన వ్యక్తి హనుమాన్ నాయక్ మరియు కిరణ్,రాజు ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ శివ శంకర్,ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# మార్కెట్ చైర్మన్ భర్త పై దాడి హేయమైన చర్య

**సంక్షేమ ఫలాలు అందుతున్న నేపథ్యంలో దాడులు**

**నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్**

**నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం మార్కెట్ యార్డులో వేరుశనగ రైతులు అధికారుల పై చైర్మన్ పై దాడి చేయడం హేయమైన చర్య అని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్ పేర్కొన్నారు. మంగళవారం అచ్చంపేట పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఘటన కొంత మంది టిఆర్ఎస్ శ్రేణులు రైతులను ఉసిగొల్పి దాడులు చేశారని ఆయన ఆరోపించారు. ఇలాంటి దాడులు సరైనవి కాదని ఏమైనా సమస్యలు గిట్టుబాటు ధర లేకపోతే చర్చించి




గిట్టుబాటు ధర కల్పించుకోవాలి తప్ప దాడులు చేసే సంస్కృతిని రైతులు వీడానాడాలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత ధర్నాలు రాస్తారోకోలు చేసే హక్కు స్వేచ్ఛ ఉందని దాడులు చేసే విధంగా రైతులు ప్రవర్తించడం ఆ ప్రజా సామికామని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఇలాంటి దాడులు చేస్తే సహించేది లేదని చట్టం తన పని తాను చేస్తుందని పరోక్షంగా ఆయన హెచ్చరించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఆరు గ్యారెంటీ లలో భాగంగా సంక్షేమ పథకాలు అమలు అయితున్న నేపథ్యంలో జీర్ణించుకోలే కా ఇలాంటి దాడుల సంస్కృతికి బి ఆర్ ఎస్ నాయకులు పాల్పడుతుందని ఆయన విమర్శించారు ఈ విలేఖరుల సమావేశంలో విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మామిళ్ళపల్లి ఆలయ చైర్మన్ నరసింహారావు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను మార్చిలోపు పూర్తి చెయ్యాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేసి, లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధి హామీ లక్ష్యాలపై ఎంపీఓలు, ఏపీఓలతో డి ఆర్ డి ఓ ఉమాదేవితో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో భాగంగా చేపట్టిన పనులను ఈ ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కూలీలకు సమయానుసారంగా పేమెంట్లు పూర్తి చేయడమే కాకుండా, వారితో నిర్దేశించిన పనులను కూడా సక్రమంగా చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ వారానికి ఆ వారం 100% పేమెంట్లు






పూర్తయ్యేలా ఏపీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీ పనులు అంతరాయం లేకుండా పూర్తి చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు తప్పకుండా నీరు అందించి సంరక్షించాలని ఆదేశించారు. నర్సరీలకు కూడా పేమెంట్స్ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా మంజూరు అయినా 317 మరుగుదొడ్లు పూర్తి చేయాలీ %ద% సామూహిక మరుగుదొడ్లు కూడా మార్చి లోపు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి యావరేజ్ వేజ్ రేట్, లేబర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఎంపీఓలు, ఏపీఓలు హాజరయ్యారు.

# క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలి






**పోలీస్ వాహనాలకు కొత్త టైర్లు, బ్యాటరీలు అందజేత**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** పోలీసు అధికారులు, సిబ్బంది తమ విధులలో భాగంగా ఉపయోగించే పోలీస్ వాహనాల టైర్లు, బ్యాటరీలు, క్రమం తప్పకుండా నిర్ణీత సమయంలో మార్చుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి పోలీసు ఎం.టి. విభాగం. రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఏ, శ్రీనివాస్ (పి టి ఓ) పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ విభాగం నుండి వచ్చిన స్పేర్ పార్ట్సు, టైర్లు, బ్యాటరీలు,పోలీసు వాహనాలకు (ఫోర్ వీలర్ టు వీలర్) వాహనాలకు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత వాహనం లాగా చూసుకుంటూ శుభ్రంగా పోలీసుశాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు, వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాలను ఎం.టి. రిజర్వ్ ఇన్స్పెక్టర్. పరిశీలించి నివేదిక సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. వాహనాల నిర్వహణ సక్రమంగా ఉండే వారిని గుర్తించి వారికి రివార్డులు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు, నిర్వహణ సరిగా లేని వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పార్కింగ్ సమయంలోనూ ఇతరులకు ఇబ్బంది కలగకుండా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు , వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ. రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎం.టి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కందులు ఒక క్వింటాలు రూ.7550/-**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి28 :** నారాయణపేట జిల్లానమద్దూరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజు పిఎసిఎస్ సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ చైర్మన్ గుళ్ళ నర్సిములు ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పిఎసిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ విత్తనాలు అమ్ముకోవాలని సూచించారు.ఒక క్వింటాలు కందులకు రూ,,లు.7550/- కు కొనుక్కోవడం జరుగుతుందని అన్నారు.కోస్గి మార్కెట్ చైర్మన్ ముద్ది భీములు మాట్లాడుతూ రైతులు దళారును నమ్మవద్దని,ప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడ్డ కందుల కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని, రైతులు తమ వెంబడి పట్టాదారు పాస్ పుస్తకం,బ్యాంకు అకౌంటు బుక్కు,ఆధార్ కార్డు జిరాక్స్,ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తమ తీసుకువచ్చి ఆయా శాఖ అధికారులకు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం,వెంకటయ్య,యాసీన్, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**ఆసుపత్రి లోని అన్ని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**

**నాగర్ కరూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జనవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం అచ్చంపేట కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ని సందర్శించి పేషంట్లకు అందించే సేవలను మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న విధానాన్ని గమనించి, టెక్నీషియన్లు ఎంతమంది పనిచేస్తున్నారని, ఈ సమయం దాకా సేవలు కొనసాగిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపి, ఇన్ పేషంట్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఎక్స్ రే గదిని సందర్శించి రోజు ఇన్ని ఎక్సరేలు తీస్తున్నారు ఏ సమయంలో దాక తీస్తారు అని వివరాలు అడిగితెలుసుకున్నారు. వాక్సిన్లను భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అవసరమైన ఔషధాలను శీతలీకరణలో ఉంచేందుకు ఫ్రిడ్జ్లను వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి, సంబంధిత సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టార్లలో నమోదయి ఉన్న రోగుల సంఖ్య గురించి ఆరా తీశారు. బ్లడ్



బ్యాంక్ని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసారు. బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. మేల్, ఫీమెల్ వార్డులను సందర్శించి వైద్యులు అందించే సేవల గురించి పేషంట్లను అడిగి తెలుసు కున్నారు. పేషంట్లకు అందిస్తున్న ఆహారం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ఆహారాన్ని అందిస్తున్నారు అని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలతో వచ్చే పేషెంట్లకు వెంటనే మెరుగైన చికిత్స అందించే విధంగా డాక్టర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది ఎంతమంది హాస్పటల్ విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు .రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. స్కానింగ్ కోసం



స్లాట్ లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఫార్మసీలో మందుల నిల్వ గురించి ఆరా తీశారు. ల్యాబ్ రెటర్ లో ఉన్న సౌకర్యాల గురించి, జనరల్ మెడిసిన్,అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని క్షుణ్ణంగా పరిశీలించి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మలేరియా డెంగ్యూ కేసులు ఎన్ని వచ్చాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రోజుల్లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆయా విభాగాల అధిపతులతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు ఇంకా ఏమైనా అవసరాలుంటే తనకు తెలియజేసిన యెడల వా టన్నిటిని త్వరితగతిన సమకూరుస్తామని తెలిపారు .వైద్య సేవ లను మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని వసతులు సమ కూర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.కలెక్టర్ వెం ట ఆసుపత్రి సూపర్డెంట్ ప్రభు, డ్యూటీ డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 30న ఉచిత పిల్లల గుండె వైద్య శిబిరం

**- డీఎం అండ్ హెచ్ ఓ డా. బి సాంబశివరావు**



**వరంగల్ సిటీ, జనవరి 28 (ప్రజాజ్యోతి):** ఈ నెల 30వ తేది గురువారం ఎంజీఎం హాస్పిటల్ లో ఉచిత పిల్లల గుండె వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారి ఆదేశానుసారం ఆర్ బి ఎస్ కే, డి ఈ ఐ సి మరియు అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నటువంటి 0 నుంచి 18 సం. పిల్లలకు ఉచిత 2డి ఎకో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరం పిల్లల ఓపి విభాగం పైన డిఈఐసి సెంటర్ నందు ఉ.9 గంటల నుండి సా.5 గంటల వరకు కొనసాగుతుంది. కావున వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వారందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ డా.బి.సాంబశివరావు కోరారు.

# బొలుగొడ్డు విమలాదేవి కి నివాళి అర్పించిన మంత్రి కొండా సురేఖ





**వరంగల్ సిటీ, జనవరి 28 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటకు చెందిన మాజీ కార్పొరేటర్, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బొలుగొడ్డు సారయ్య సతీమణి విమలాదేవి సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ మంగళవారం వారి నివాసానికి వెళ్లి విమలాదేవి మృతదేహం వద్ద పుష్పగుచ్చం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం బోలుగొడ్డు సారయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి వివరాలను అడిగి తెలుసుకొని మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ జనార్ధన్, కత్తెరశాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, సోషల్ మీడియా కన్వీనర్ సోమ లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం, డివిజన్ నాయకులు బోలుగొడ్డు అనిల్, కర్ర కుమార్, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, పోషాల మల్లికార్జున్, జింక రమేష్, వనం వేణు, శంకేసి అనిల్, మజ్జిగ తిరుమల్, బండ్ల ప్రవీణ్, వడ్డే శిరీష్, విలాసాగరం రమేష్, ఉప్పునూతల శివ, బొల్లికొండ విజయలక్ష్మి, బక్కి కల్పన, వనం లావణ్య, చిట్ల హేమలత తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దర్ పై బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను ఖండిస్తున్నాం,



**పలు సంఘాల నాయకులు డిమాండ్,**

**శాయంపేట జనవరి 28 ప్రజా జ్యోతి :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దరన్న పై చేసిన వాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని భాజాప్త గద్దరన్నకు క్షమాపణ చెప్పాలని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్)ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ఏ బి ఎస్ ఎఫ్, ఏవైసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దరన్న ఈ దేశంలో ఉన్న మెజారిటీ ప్రజలైన బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. గద్దరన్న తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశారని, తన సొంత లాభం కోసం తన కుటుంబం కోసం ఎప్పుడు జీవించలేదని తెలిపారు. గద్దర్ అంటేనే ప్రతి పేదవాడి గుండె చప్పుడు అని, సమాజంలో అణచివేతకు గురైన వారి గుండెలో చిరస్థాయిగా నిలుస్తాడని ఈ సందర్భంగా అన్నారు. బండి సంజయ్ బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేసుకుంటూ ప్రజలలో కుల, మత విద్వేషాలు రెచ్చగొడుతూ పరిపాలన చేయడం సిగ్గుచేటు అని బిజెపి ప్రభుత్వాన్ని దుయ్యపట్టారు. గద్దరన్నకు ఇలాంటి అవార్డులు,రివార్డులు తన కాలుగోటికి సరిపోవు అని తెలిపారు. బండి సంజయ్ గద్దరన్న ను విమర్శించే స్థాయి నీకు లేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గద్దరన్న చేసిన త్యాగం గురించి నువ్వు తెలుసుకోవాలి అన్నారు. నిస్వార్థంగా బ్రతుకుతూ సమ సమాజ స్థాపన కోసం గద్దరన్న ఎంతో కృషి చేశాడని అన్నారు. బండి సంజయ్ భాజాప్త గద్దరన్నకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల సమాజంలో ఉన్న మెజారిటీ ప్రజలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను ఏకం చేసుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య (ఏ బి ఎస్ ఎఫ్) హనుమకొండ జిల్లా నాయకులు నాలికే ప్రతాప్, బహుజన నాయకులు బోల్లెపెల్లి ప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొంగర విజయ ప్రకాష్, కార్యదర్శి నాలిక శ్రీకాంత్, నరేష్, బి ఎస్ ఎస్ నాయకులు మొగ్గం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సాధికారితే దేశాభివృద్ధికి పునాది..జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి.





**నర్సంపేట/ప్రజాజ్యోతి :** జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలలో బేటి బచావో బేటి బడావో పథకం అవగాహన కార్యక్రమంప్రధానోపాధ్యాయురాలు పి అర్ పిత అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి విచ్చేసిన జెండర్ స్పెషలిస్ట్ రమాదేవి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఆడపిల్లలు పట్టుదలతో చదువు కుంటే సాధించలేనిది లేదని అన్నారు చదువు జీవితానికి వెలుగునిస్తుందని బాలికలు చదువు ద్వారా సమాన అవకాశాలు పొందవచ్చని చదువు ద్వారానే బాలికా సాధికారిక సాధ్యమవుతుందని వివరించారు. మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా దుష్ప్రభావాలకు లోను కావద్దని లౌకిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని అది చదువు ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం బాలల అక్రమ రవాణా ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు హెల్ప్ లైన్ నంబర్స్ 100,1098,181.112,14567,155326,193 సవివరంగా తెలియజేశారు పరిశుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని అంటూ పౌష్టిక ఆహార గురించి వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అర్ పిత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో రాణించడానికి చక్కటి అవకాశాలు ఉన్నాయని అవకాశాల నందిపుచ్చుకోవడానికి చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని అత్యున్నత స్థానాలకు చేరుకొంటేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు జెడ్ పి హెచ్ ఎస్ గురిజాల బాలికలు చదువుతోపాటు సహ పాఠ్యఅంశాలలో ముందున్నారని ఇది వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ ఏ చంద్రకళ ఎం నాగరాణి ఎండి రాయబోస్ వి రవికుమార్ బి రవీందర్ బి రమేష్ ఎం రాజేష్ సిహెచ్ సంతోష్ డి రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు మానుకో

**పదేళ్ల పాలనలో ఎన్ని ఇండ్లు కట్టిచావు - పెద్ది**

**పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట నియోజకవర్గంలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు ఎన్ని ఇండ్లు కట్టించావు చెప్పాలని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయ మానుకో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్ని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. ఈ రోజు మంగళవారం నాడు పత్రిక ప్రకటనలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నీరుపేద కుటుంబానికి రూపాయలు ఐదు లక్షల రూపాయలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాయ మాటలతో గద్దెనెక్కి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని ఇండ్లు కట్టించావో చెప్పాలన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మేము ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని మర్చిపోవద్దన్నారు, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంలో ఇండ్ల నిర్మాణాలకు పట్టాలు అందించి ఇండ్లు లేని పేద ప్రజలకు మేలు చేస్తున్నామని అన్నారు, గతంలో నువ్వు ఇచ్చిన హామీలు ఎంత వరకు నెరవేర్చావో చెప్పాలన్నారు, గిర్నిబావి నుంచి నర్సంపేటకు ఇండస్టియల్ కారిడార్ తీసుకువస్తాను అని వ్యాపారులతో పాలాభిషేకం చేసుకున్న సుదర్శన్ రెడ్డి ఏది మరీ ఇండస్ట్రీయల్ కారిడార్. మిర్చి పరిశోధన కేంద్రం తీసుకువస్తున్నా అన్నావు ఎక్కడ నీ మిర్చి పరిశోధన కేంద్రం, నర్సంపేటను ఇరిగేషన్ సర్క్యూట్ చేస్తా అన్నావు కదా ఏమైందని ప్రశ్నించారు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో హామీలు ఉన్నాయని, ఇచ్చిన హామీలు మర్చిపోయి తుపాకి రాముడి మాటలు ఇలాగే మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వంపై మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై అవాకులు చెవాకులు మాట్లాడితే సహించేది లేదన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తూ సభలు చాలా చక్కగా ప్రశాంతతమైన వాతావరణంలో జరుగుతున్నాయని గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతోనే ప్రజలకు ఇబ్బందులుపడ్డారన్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక నుంచి మా నాయకుడు గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తప్పుడు మాట మాట్లాడిన నీకు ప్రజలు చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత,



**ఎస్సై పరమేష్,**

**శాయంపేట జనవరి 28 ప్రజా జ్యోతి :** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై పరమేష్ అన్నారు. పరిమితికి మించి తీసుకెళ్తున్న కూలీల ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయని కూలీలను తీసుకెళ్తున్న ఆటోలను ఆపి ఫైన్ లు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరు కూడా పరిమితికి మించి తీసుకెళ్లకూడదని డ్రైవర్లకు హెచ్చరించారు.

# సబ్బండ వర్గాల సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం.



**రాయపర్తి, జనవరి 28, ప్రజాజ్యోతి.:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పార్టీ నాయకులు, మండల ప్రజలు.రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, చిత్రపటానికి మరియు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంబరాలు చేసుకున్న కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు,రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ,రైతు భరోసా, చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని,గడిచిన పది ఏళ్లలో గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు,కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల తో ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా నిలిచిందని తెలిపారు, రానున్న రోజుల్లోనే మిగతా అన్ని గ్యారెంటీలు అమలు చేసి, ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల ప

# బీసీల ఐక్యతేంటో..? ప్రభుత్వాలకు చూపెట్టాలి..!



**బిసి రాజకీయ యుద్ధభేరి విజయవంతం చేయండి**

**యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ చేసిన బిసి నేతలు**

**బీసీలు రాజ్యాధికారమే ధ్యేయంగా పనిచేయాలి**

**జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్**

**కమలాపూర్ జనవరి 28 ప్రజా జ్యోతి న్యూస్ :** దేశంలో 57 శాతం జనాభా కలిగిన బీసీలు నేటికీ రాజ్యాధికార వాంఛను తీర్చుకోలేకపోయామని, భారతదేశంలో నిజమైన వారసత్వం కలిగిన ఒరిజినల్ పట్టాదారులు బీసీ లేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హాల్లో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఫిబ్రవరి 2వ తారీఖున వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుద్ధభేరి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ జరిపారు. బీసీ కులస్తులు రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో పరిపూర్ణత సాధించి అగ్రగామిగా నిలవాలంటే మొదటగా రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. బీసీలంతా ఐక్యతతో ఉండి బీసీ కులస్తుల సత్తా ఏంటో ప్రభుత్వాలకు చూపించాలని పిలుపునిచ్చారు. బిసి యుద్ధభేరి సభను విజయవంతం చేసి బిసి సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, శ్యామ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి బాలసాని కుమారస్వామి, ఇల్లందకుంట మాజీ డైరెక్టర్ కనుకుంట్ల అరవింద్, తుమ్మ శోభన్ బాబు, మాజీ సర్పంచ్ అర్వపల్లి సామ్రాజ్యం గౌడ్, జక్కుల సదయ్య, పాక శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు ఎర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కంది రాంబాబు, అట్ల చంద్రమౌళి, గుండె కారి రవి, భూతం చంద్రప్రకాష్, దేశభక్తుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించాలి



**కేసుల విచారణలో జాప్యం తగదు**

**జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 28 (ప్రజా జ్యోతి) :** పోలీసు అధికారులంతా బాధ్యతారహితంగా వ్యవహరించాలని కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారంజిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, విజుబుల్ పోలీసింగ్ నిర్వ హించాలని, ప్రజలకు అం దుబాటులో ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరి ధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పా టు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని ఎస్పి పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# తాటి చెట్టు పైనుండి పడి గీతకార్మికుడు మృతి

**భీమదేవరపల్లి జనవరి 28 ప్రజాజ్యోతి....** మండలం లోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసు కుంది. తాటి చెట్టు నుంచి కింద పడి ఓ గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన కొక్కిసరాజు(37) రోజువారిగా తాడి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో చెట్టు పైన పాము కనపడడంతో భయాందోళనలకు గురై అదుపుతప్పి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా బంధువులు ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ పాలనలో "ఓట్లప్పుడే" రైతు భరోసా

- స్థానిక ఎన్నికలు ముగియగానే.. రైతు భరోసా బంద్!
-మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే
- వేధింపులకు గురిచేస్తున్న పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం
- కేసీఆర్ 11 విడతల్లో రూ. 73 వేల కోట్లు రైతుబంధుగా ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డికి దమ్ముంటే గడియారం సెంటర్ లో మీటింగ్ పెట్టి మాట్లాడాలి
- ధాన్యం దిగుబడిలో నల్లగొండ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలిపింది కేసీఆరే
- నల్లగొండ రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విజయవంతమైన బిఆర్ఎస్ రైతు మహా ధర్నా
- తరలివచ్చిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు





నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు మహాధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకున్న కేటీఆర్ తొలిత స్థానిక ఎన్జీ కళాశాల వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడే రైతు భరోసా గుర్తు వస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను నిలిపివేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల ముందు ఒకసారి రైతు భరోసా డబ్బులు వేస్తె ఇప్పుడు మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో 11 విడతలుగా రైతుబంధు పథకం కింద రైతుల అకౌంట్లలోరూ. 73 వేల కోట్లను వేసినట్లు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రైతుబంధు అంటే కేసీఆర్ అని గుర్తొస్తారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారని, ఆ కుట్రలో భాగంగానే కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకాన్ని బందు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు.

**ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరో మారు నల్లగొండ వేదిక కావాలి...** అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎకరానికి రూ.12000 మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటివరకు ఒక్కొక్క ఎకరానికి రూ.17,500 బాకీ ఉందని, ఆడబ్బు చెల్లి ంచాలని కాంగ్రెసు రైతులు నిలదీ యాలని పిలుపునిచ్చారు. సాయుధ తెలంగాణ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరోసారి నల్లగొండ జిల్లా వేదికగా మారాలని అన్నారు.

**కాళేశ్వరం తో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం...** నీళ్లు లేక తీవ్ర కరువుతో అల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలమైన జిల్లాగా మార్చిన గొప్ప నేత కేసీఆర్ అని కొని యాడారు. ఈ ప్రాజెక్టు నీటితో టేయిలాండ్ ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని శాసనసభలో సవాలు విసిరినా రేవంత్ రెడ్డి తోకముడిచారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లి, లేదా కొడంగల్ నియో జకవర్గాలకు వెళ్లి రైతులతో బహిరంగ విచారణ చేద్దామని నూటికి నూరు శాతం రుణమాఫీ జరిగిందంటే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల ముందు కేసీఆర్ రైతులకు రైతుబంధు చెల్లించేందుకు రూ.7600 కోట్లు అకౌంట్ లో సిద్ధంగా ఉంచితే కేసీఆర్ కు ఎక్కడ ఓట్లు పడతాయోనన్న దుర్బుది తో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసి రైతు బంద్ ను ఆపేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.



**రుణమాఫీ ని కుదించిన ప్రభుత్వం...** రైతు రుణమాఫీకి మొదట రూ.49,500 కోట్లు అవసరమని చెప్పిన ప్రభుత్వం దానిని రూ. 26 వేల కోట్లకు తగ్గించిందని, ఇందులో కేవలం రూ. 12 వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కేవలం 25 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని కేటీఆర్ అన్నారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరాచకాలు పెరిగాయని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి ని కోమటిరెడ్డి అరెస్టు చేయించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి కి దమ్ముంటే గడియారం సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు చేసిన మేలు ఏంటో ప్రకటించాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

**అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులు...** కాంగ్రెస్ నాయకుల ఒతిళ్లతో బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులను బనాయిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆరు హామీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకుంటూ కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఎవరూ ఆనందంగా లేకున్నా కేవలం జిరాక్స్ సెంటర్ల యజమానులు మాత్రం ఆనందంగా ఉన్నారని కేటీఆర్ చలోక్తి విసిరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మహ్మూద్ అలి, నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ మదుసూదనాచారి, ఎమ్మెల్సి ఎంసి కోటిరెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక రెడ్డి, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, రసమయి బాలకిషన్, గొంగిడి సునీత, భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, నోముల భగత్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ నేతలు చెరుకు సుదాకర్, కంచర్ల క్రిష్ణారెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, కంచర్ల రామక్రిష్ణారెడ్డి, క్యామ మల్లేష్, ఎనుగుల రాకేష్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, ఒంటెద్దు నర్సింహ్మా రెడ్డి, నిరంజన్ వలి, వాడ కిషన్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, తండు సైదులు గౌడ్, పాల్యాయి ప్రవంతి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, రాంచందర్ నాయక్, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, దూదిమెట్ల బలరాజ్ యాదవ్, మేడి రాజీవ్ సాగర్, పల్లె రవి కుమార్, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కడారి అంజయ్య, మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్, కరీంపాష తదితరులు పాల్గొన్నారు.

## బ్రేకింగ్ న్యూస్...

తిరుమలగిరి పిఎస్ లో
ఏసీబీ దాడులు పట్టుబడ్డ
ఎస్సై కానిస్టేబుల్
కొనసాగుతున్న విచారణ




## నిత్య సరుకులు పంపిణీ కార్యక్రమం



కోదాడ టౌన్, జనవరి 28 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని బిజెపి మహిళా నాయకురాలు దేవునూరు లక్ష్మి ఆధ్వర్యంలో నిరుపేద మహిళ కుటుంబానికి సరుకులు పంపిణీ చేశారు ఈ యొక్క కార్యకరణకి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు నూనె సులోచన మరియు బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తం పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ తరఫునుంచి నిరుపేద కుటుంబానికి లక్ష్మీ చేస్తున్నంటి సాయం చాలా గొప్ప విషయమని అన్నారు మా బిజెపి తరఫునుంచి అండగా ఉంటాడని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పిఏసిఎస్ చైర్మన్.



నడిగూడెం ,జనవరి 28 ,ప్రజా జ్యోతి:నడిగూడెం మండలం కాగితరామచంద్రపురం గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై ప్రమాదంలో చేయి చేయి విరగి ఖమ్మంలో శివ ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా బాధితున్ని కాగిత రామచంద్రపురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ మంగళవారం పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రసాద్ మృతి బాధాకరం మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపమ్మ సుధీర్.



నడిగూడెం ,జనవరి 28, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేలమర్రి ప్రసాద్ (67) మృతి పార్టీకి తీరని నష్టమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు మ ంగళవారం గుండెపోటుతో మృతి చెందిన ప్రసాద్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు పార్టీకి చేసిన సేవలను కొనియాడి వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు మోషే శ్రీకాంత్ శ్రీరామ్ శ్యామ్ విజయ్ దినేష్ సందీప్ సామదు సతీషు నాగరాజు గోపి సైదయ్య తదితరు నివాళులర్పించారు....

## భూమి అమ్మిన వ్యక్తి, సాగు చేస్తున్నాడని కలెక్టర్కు ఫిర్యాదు.



నడిగూడెం ,జనవరి 28 ప్రజా జ్యోతి : నడిగూడెం మండలం సిరిపురం గ్రామంలో 2004 సంవత్సరంలో ప్రభుత్వం గీతా కార్మికులకు మూడు ఎకరాల మూడు కుంటల భూమి కొనుగోలు చేసి ఇచ్చిన భూమిని ,అమ్మిన వ్యక్తి మళ్ళీ అదే భూమిపై వ్యవసాయం చేసుకుంటున్నారని ఆ గ్రామానికి చెందిన గీత కార్మికులు సోమవారం గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కి మెమొండరం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు ,మొక్క విక్రం ,మొక్క అంజయ్య తదితరులు పాల్గొన్నారు.....

## ధర్నాలో పాల్గొన్నా ఆత్మకూర్ మండల బిఆర్ఎస్ మహిళ నాయకులు



ఆత్మకూర్ ఎం జనవరి 28 (ప్రజా జ్యోతి): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మహిళ నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన దర్నాలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షురాలు సొలిపురం అరుణ ఉపేందర్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ యాదలక్ష్మి సంధ్యా తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



ఆత్మకూర్ ఎం జనవరి 28 (ప్రజా జ్యోతి) : ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ సూచన మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త తొర్ర విష్ణు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా వారికి స్కూల్ యూనిఫామ్ లు అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాష బోయిన ఉప్పలయ్య అదేవిధంగా నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## 9 కేజీల గంజాయి స్వాధీనం



కోదాడ టౌన్, జనవరి 28 ( ప్రజా జ్యోతి): 9 కేజీల 345 గ్రాముల గంజాయిని మోతే పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కోదాడ పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి మంగళవారం వివరాలను వెల్లడించారు. ఈనెల 27వ తారీఖున ఉదయం సమయంలో నమదగిన సమాచారం మేరకు మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మోతే మండల పరిధిలోని మామిళ్ళగూడెం శివారులోని సింగరేణి టోల్ ప్లాజా సమీపంలో గల బాలభాస్కరవిజయరామరాజు వెంచర్ లోఉండగా అదే సమయంలో ఖమ్మం వైపు నుండి స్కూటీపై వస్తున్న ముగ్గురు వ్యక్తులు టోల్ గేటు వద్ద పోలీసులు ఉన్నారా లేదా అని చూడడానికి స్కూటీ ఆపగా అనుమానం కలగడంతో ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నట్లుగా తెలిపారు. ముగ్గురు వ్యక్తులు ఏ1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బుర్రం సాయికుమార్, ఏ 2 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన గుండి మురళీకృష్ణ భద్రాచలం ఏ 3 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజుపేట కాలనీకి చెందిన భాణోత్ పణికుమార్ ను అదుపులకు తీసుకొని వారి వద్ద ఉన్నటువంటి బ్యాగ్ ను తనిఖీ చేయగా నాలుగు ప్యాకెట్లను గుర్తించారు వాటిని తనిఖీ చేయగా తొమ్మిది కేజీల పైగా గంజాయి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. వాటితోపాటు రెండు సెల్ ఫోన్లను ఒక హీరో స్కూటీని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ గా తరలించినట్లుగా డి.ఎస్.పి తెలిపారు.మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ బాల్త్ శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి, బండి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగివుండాలి

### కోదాడ ట్రాఫిక్ పట్టణ ఎస్సై మల్లేష్




కోదాడ టౌన్ ,జనవరి 28 (ప్రజా జ్యోతి): వాహనదారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను, డ్రైవింగ్ లైసెన్స్, కలిగి ఉండాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సూచించారు. మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాల గురించి హుజూర్నగర్ ఎక్స్ రోడ్డు వద్ద అవగాహన కార్యక్రమం ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారువాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ సమస్యతలెత్తకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్, యుపిఎస్ విధానాలకు వ్యతిరేకంగా నిరసన

### సామాజిక భద్రతకు పాత పెన్షన్ విధానమే సరైన పరిష్కారం

### తెలంగాణ ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### బడుగుల సైదులు,టీఎస్ సిపిఎస్ ఈ యు సూర్యాపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి



కోదాడ టౌన్, జనవరి 28 (ప్రజాజ్యోతి): కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యు పి ఎస్) నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా జనవరి 28 తేదీన ఉద్యోగ ఉపాధ్యాయులు తలపెట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ,యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. టీఎస్ సీపీఎస్ ఈ యు సూర్యాపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు పాల్గొని మాట్లాడినారు. పదవీ విరమణ తర్వాత ఉద్యోగి కుటుంబ సామాజిక భద్రతకు ఏకైక పరిష్కారం మార్గం పాత పెన్షన్ విధానమేనని తెలియజేశారు. ఉద్యోగి తన వాటా సొమ్మును చెల్లించి పొందే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్), యూనిఫైడ్ పెన్షన్ స్కీం ( యుపిఎస్ )విధానాల ద్వారా మేలు జరుగదని, నష్టదాయకమని, కార్పొరేట్ సంస్థలకే మేలు జరుగుతుందని తెలిపారు. రాబోయే కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని యుపిఎస్ విధానంలో ఉంటారా (ఓ పి ఎస్) పాత పెన్షన్ విధానానికి వెళతారా అని అడిగిన సందర్భంలో, ఖచ్చితంగా స్పష్టంగా ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని తెలియజేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తు చేసినారు. జాప్యం చేయకుండా వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉపాధ్యాయులు ముక్తార్, వేణు కుమార్, జానకిరామ్, శ్రీనివాసరావు, రవి, జానీ మియా,బాలస్వామి, సరిత, పద్మ, అశోక్ గౌడ్ ఉన్నారు. నిరసన కార్యక్రమానికి పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఓ పి ఎస్ విధానంలో ఉన్న ఉపాధ్యాయులు పూర్తిగా మద్దతు తెలియజేశారు.

# పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



పశువైద్యాధికారి రాం చందర్

**రామారెడ్డి జనవరి 28(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము రామారెడ్డి మండలంలోని మోశంపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డా.మజీద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.మజీద్ మాట్లాడుతూ పాడి రైతులందరూ తమ తమ పశువులకు ఎద లక్షణాలు గమనించి సరియైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించి తద్వారా మేలు జాతి దూడలను పొందాలని సూచించారు. ప్రస్తుతం కచ్చితంగా ఆడదూడ పుట్టే విధముగా అభివృద్ధి పరిచిన వీర్య నాళికలు మా వద్ద అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని ఖచ్చితంగా ఆడదుడా పుట్టే విధంగా చేసుకోవచ్చని సూచించారు. ఈ శిబిరం కి తరలి వచ్చిన పశువులకు రామారెడ్డి మండల పశు వైద్య అధికారి డా. రామచందర్ చూడి పరీక్షలు నిర్వహించారు. ఈరోజు జరిగిన శిబిరంలో 40 సాధారణ చికిత్సలు, 51 గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 1 కృత్రిమ గర్భధారణ, 22 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని డా. రాంచందర్ తెలిపారు. ఇంకా ఈ శిబిరంలో శ్రీనివాసరావు వి ఎల్ వో, నారాయణ జె బి ఓ, ఆంజనే యులు, గోపాల మిత్ర సూపర్వైజర్ కృష్ణ, గోపాలమిత్ర హారిక, గ్రామ పాడి రైతులు రాజిరెడ్డి, రాములు, అనిల్ రెడ్డి, రాజు, భూమయ్య,సంతోష్ లు పాల్గొన్నారు.

# కామారెడ్డి అభివృద్ధే షబ్బీర్ అలీ లక్ష్యం: నాగరాజ్ గౌడ్



**రాజంపేట (కామారెడ్డి), జనవరి 28 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం రూ.4.32 కోట్ల ఎంఆర్ఆర్ నిధులు మంజూరు కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధుల మంజూరుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. సంక్షేమానికి అండగా షబ్బీర్ అలీ: ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఎల్ఓసీలు, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించడం వంటి కార్యకలాపాల్లో షబ్బీర్ అలీ నిత్యం మద్దతుగా ఉంటారని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని షబ్బీర్ అలీ నిరంతరం కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాల ఫలాలు అర్హులైన వారికి అందేలా దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ముందుండే నేత: ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రజలకు చేరేందుకు షబ్బీర్ అలీ కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను ప్రభుత్వం ద్వారా అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో షబ్బీర్ అలీ కీలక సలహాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. కామారెడ్డి అభివృద్ధికి కృషి:కామారెడ్డి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న షబ్బీర్ అలీకి జిల్లా ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నాగరాజ్ గౌడ్ అన్నారు. సంక్షిప్తంగా:కామారెడ్డి నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం మంజూరైన నిధులు, అనారోగ్య సాయం, సంక్షేమ పథకాల అమలులో షబ్బీర్ అలీ ప్రతిష్ఠాత్మక పాత్ర పోషిస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు అభినందించాయి.

# చిన్నపిల్లల్లో క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టండి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో పిల్లల వైద్యులు,స్టాఫ్ నర్సులకి, ఎన్టీఈ పి సిబ్బంది కి ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను గ్లోబల్ ఫండ్, సాతి,టిబి అలెర్ట్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోనీ ఏడవ అంతస్తులో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రాజశ్రీ మాట్లాడుతూ చిన్నపిల్లల్లో క్షయ వ్యాధి నిర్ధారణ నిర్ధారణ అయిన వెంటనే నమోదు చేసి వ్యాప్తి చెందకుండా చికిత్సను అందించాలని, ప్రతీ ఒక్క ఆసుపత్రిలో క్షయకు సంబంధించిన పోస్టర్లు, స్టిక్కర్లు ఉండాలని, శిక్షణ లో నేర్చుకున్న అంశాలను మీ మీ సిఎస్సి పరిధిలోని పి హెచ్ సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశలకు శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేయాలన్నారు. ఆసుపత్రులలో క్షయ వ్యాధిని పిల్లల్లో త్వరితగతిన గుర్తించి ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ రమేష్, డాక్టర్ అంజన, డాక్టర్ రాజు, సూపరింటెండెంట్ లు, శ్రీనివాస్ ,శ్రీనివాస్ ప్రసాద్ ,జిల్లా క్షయ నిర్మూలన అధికారి దేవి నాగేశ్వరి, రిసోర్స్ పర్సన్ లైన పిల్లల వైద్యం చెప్పి పిల్లలు డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ హరిప్రియ, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆజ శ్రీనివాస్ , ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తుకారం రాథోడ్ , డి ఐ ఓ డాక్టర్ అశోక్ ,డాక్టర్ వినీత్ రెడ్డి,డి సి రవి గౌడ్, టిబి అలెర్ట్ ఇండియా మేనేజర్ హెప్సిబ, ఉష రాణి,అమృత, రాజేందర్, డిహెచ్ఈ గన్ పూర్ వెంకటేశ్వర్లు, నరేష్, సుధాకర్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ ఆదేశాలు





**రాజంపేట (కామారెడ్డి) జనవరి 28 (ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ మరియు థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్షల తేదీలు: ప్రాక్టికల్ పరీక్షలు: 2025 ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 22 వరకు 48 కేంద్రాలలో. థియరీ పరీక్షలు: 2025 మార్చి 5 నుండి మార్చి 25 వరకు 38 కేంద్రాలలో. ప్రాక్టికల్ పరీక్షలు రోజుకు రెండు సెషన్లుగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడతాయి. థియరీ పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు జరుగుతాయి. ఆదేశాలు: విద్యుత్ అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేసి, పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, అత్యవసర వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశ్నపత్రాలు మరియు జవాబు పత్రాలను సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, విద్యా శాఖాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థానాలకు కష్టపడి చదవండి: కలెక్టర్






**రాజంపేట (కామారెడ్డి) జనవరి 28 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రతిరోజూ క్రమంగా చదువుకోవాలని, పరీక్షలకు కేవలం 30 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని గుర్తుచేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సరైన కోర్సులు ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని నిర్ణయించుకుని దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యకు ప్రత్యేక కోచింగ్: కామారెడ్డి జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో ఎంపిక చేసిన విద్యార్థులకు జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల కోసం ఆన్‌లైన్ కోచింగ్ తరగతులను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ తరగతులకు విద్యార్థులు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దాతల సహకారంతో అభివృద్ధి:కళాశాలకు అవసరమైన వసతుల కోసం దాతల సహకారాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల కోసం నిర్వహించిన కార్యక్రమాల్లో స్థానిక డాక్టర్లు ఆర్థిక సహాయాన్ని అందించారని ప్రశంసించారు. విద్యాశాఖ అధికారుల ప్రసంగం: కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం మాట్లాడుతూ, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదవాలని, పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారి మాట్లాడుతూ, గత సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి సంవత్సరం 45 శాతం, రెండవ సంవత్సరం 72 శాతం ఉత్తీర్ణత సాధించిందని, ఈ సంవత్సరం 80 శాతం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. క్రీడా విజయాలు మరియు సత్కారాలు: క్రీడా పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. దాతలైన డాక్టర్ జి.రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆర్వింద్, డాక్టర్ కృపలను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా జిల్కార్ విజయానంద్






**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరానికి చెందిన జిల్కార్ విజయానంద్ జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. హైదరాబాద్ హోటల్ జల్వాన్ లో నిర్వహించిన జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. మొదట 2025 జోన్ 12 చైర్మన్ గా డీవీఎస్పి గుప్త కి, 2024 చైర్మన్ జి వి ఎన్ రాజు ప్రమాణస్వీకారం చేయించారు. తదుపరి 2025 చైర్మన్ డీవీఎస్పి గుప్త వారి 2025 బోర్డు సభ్యులకు ప్రమాణస్వీకారం చేయించారు. ఇందూర్ కు చెందిన జిల్కార్ విజయానంద్ వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేశారు.జె సి ఐ లో 2011 నుండి 2020 వరకు సేవలను గుర్తించి తనకు అలుమ్ని క్లబ్ లో స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని, దీనికి కారణం తన జె సి ఐ ఇందుర్ కుటుంబ సభ్యులనీ విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జాతీయ అధ్యక్షురాలు అంజలి గుప్త బాత్ర, జాతీయ అధికారులు సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్ , కిరణ్ బంటు,జోన్ జెసిఐ అధ్యక్షులు చతుర్వేది వుటుకూరు, వైస్ చైర్మన్ లు నవీన్ చవళ్ళ, శ్రీనివాస్ వీరబొమ్మ, సురేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్,కోశాధికారి శ్యంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్ , ఇందూర్ సభ్యులు లావణ్య , పద్మ శ్రీనివాస్ , ఆనంద్ సోమని పాల్గొన్నారు.

# జాతీయ సైక్లింగ్ క్రీడా టెక్నికల్ ఆఫీషల్ గా విజయ్ కాంత్ రావ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఉత్తరాఖండ్ లో ఈ నెల 28 నుండి 14 వరకు జరగనున్న 38వ జాతీయ క్రీడలకు సైక్లింగ్ క్రీడా అంశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూలోకం విజయ్ కాంత్ రావ్ ను టెక్నికల్ ఆఫీషల్ నియమిస్తూ గా సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , న్యూ ఢిల్లీ సెక్రెటరీ జనరల్ మనింధర్ పాల్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం విజయ్ కాంత్ రావ్ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నరు. విజయ్ కాంత్ జాతీయ క్రీడా లకు టెక్నికల్ ఆఫీషల్ గా నియామకం పట్ల తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు పి మల్ల రెడ్డి , జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్ష , కార్యదర్శి ఈగ సంజీవ్ రెడ్డి , బొబ్బిలి నర్సయ్య, జిల్లా సైక్లింగ్ సంఘము అధ్యక్షుడు జీవి కృపాకర్ రెడ్డి , ఉపాదక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, టి సూర్య ప్రకాష్ మరియు కోశాధికారి సురేందర్ మరియు సభ్యులు బి రాకేశ్ కుమార్ , ఆకుల నరేశ్, దుర్గా మలేష్, శరత్ కుమార్ గౌడ్, గడ్డం రవి , ఆర్ నరేశ్ కుమార్ తదితరులు హర్ష%శ% వ్యక్తం చేశారు.

# పోషణ పై అవగాహన కల్పించిన శ్రీ శక్తి గ్రామ సంఘం



**రాజంపేట జనవరి 28 (ప్రజా జ్యోతి) :** రాజంపేట మండలం కొండాపూర్ క్లస్టర్‌లోని శ్రీ శక్తి గ్రామ సంఘంలో ఆరోగ్యంపై రెండో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 5 సంవత్సరాల లోపు చిన్న పిల్లలలో పోషక లోపాలపై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశ్యంగా సాగింది. సమావేశంలో ప్రసంగించిన వారు, పోషక లోపాల వల్ల చిన్న పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, దానిని నివారించేందుకు తల్లి పాలు, వ్యాధులు రాకుండా టీకాలు, మందులు, మరియు పోషక పదార్థాలను అందించాలని సూచించారు. అలాగే, పిల్లల ఆరోగ్య సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పీర్ మెంటర్ అవగాహన: చిన్న సంఘాల లీడర్లకు పీర్ మెంటర్ విధులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పీర్ మెంటర్‌గా సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. పాల్గొన్నవారు: ఈ సమావేశంలో కార్యదర్శి లావణ్య, కోశాధికారి కారి రాజమణి, సీసీ భాగయ్య, వీఓఏ రజిత తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజు వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ లో పాల్గొన్న ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి గారు ...







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న వెల్నెస్ హాస్పిటల్స్ క్రికెట్ లీగ్ లో ఏసీపీ వెంకట్ రెడ్డి గారు పాల్గొని టాస్ వేసి అనంతరం మ్యాచ్ వీక్షించారు .ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జీవితం లో క్రీడలు ఒక భాగంగ అలవాటుచేసుకోవాలని క్రీడలతో ఆరోగ్యాంగా ఉంటామని ఏసీపీ అన్నారు . ఈ సందర్భంగా వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ ఏసీపీ ని సన్మానించారు.వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని అభినందించారు.

## నిజాయితీని చాటుకున్న బస్ కండక్టర్ ఎండి అశ్వక్ (E-802046)



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**సోమ వారం నాడు సం గారెడ్డి సర్వీస్ బస్ నెంబర్ 3555 తో నిర్వ హించుచున్న కండ క్టర్ ఎం డి అశ్వక్ ఈ - - 802046 బస్సులో ఒక ప్రయాణికురాలు తన ఆపిల్ లాప్టాప్ మరచి పోయింది. సదాశివపేట లో గ్రౌండ్ బుకింగ్ చేయు చున్న సిరాజు %జు%-238657 ఇచ్చిన సమాచారంతో వెంటనే ఎండి అశ్వకు స్పందించి లాప్టాప్ వెతికి సదురు ప్రయాణికురాలికి ఎండి ఆశ్వక్ శివ కుమార్ ఎంసీ మరియు సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో అట్టి ప్రయాణికు రాలికి ఆపిల్ లాప్టాప్ అందిచడం జరిగినది. ఆర్టీసీ సిబ్బంది కండక్టర్ అశ్వక సగరవంగా తన నిజాయితీని చూపించారు. తన పోయిన లాప్టాప్ ను దొరికిన సందర్భంగా ఆర్టీసీ సిబ్బందికి ఎంతో సంతోషంగా కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికురాలు.

## ప్రియాంక కాలనీ పోచమ్మ దేవాలయం ప్రారంభ మహోత్సవం.

**ఈనెల 30,31.వ తేదీలలో ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు....**

**సర్వాంగ సుందరంగా ఆలయం ముస్తాబు..**



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి :** పెద్ద శంకరంపేట కేంద్రంలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న జరుగునున్న పోచమ్మ దేవాలయం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రియాంక కాలనీ కమిటీ విద్యుత్ దీప కాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు.. గత కొన్ని నెలలుగా ప్రియాంక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు.. నిర్మాణం పూర్తవడంతో ఈ నెల 30 నుండి వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్య క్రమాలు జరగనున్నాయి.. ఈనెల 30 నుండి గణపతి పూజ.. ..పుణ్యా హచనము ..వరుణ పూజ.. అఖండ దీపారాధన నవగ్రహ పూజ.. చతు షష్టి వాస్తు.. క్షేత్రపాలక సర్వశోభద్ర మండల దేవత పూజలు అగ్ని ప్రతిషా ట్టపన లాంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని.. 31వ తేదీ శుక్రవారం నాడు యంత్ర ప్రతిష్టాపన అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరుగునని ఆలయ కమిటీ తెలిపింది.. 31 నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగును అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.....

## కార్పొరేట్ల కోసమే ఈయుపిఎస్



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )** ఇటీవల జనవరి 24న ఆర్థిక శాఖ కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం పై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త నిరసనలో భాగంగా, జిల్లా, మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యూపిఎస్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరస నలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అమృత్ ప్రాథ మికోన్నత పాఠశాల పొట్టిపల్లిలో యూపిఎస్ ప్రతులను దహనం చేస్తూ.. మాట్లాడుతూ.. సిపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించా లని గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యుపిఎస్ విధానం తీసుకురావడం ప్రజాస్వామిక మని ఇది కేవలం షేర్ మార్కెట్లోకి నిరంతరాయంగా పెట్టుబడులు పెట్టే విధంగా ఉందే తప్ప, ఈ విధానంలో ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబ సామాజిక భద్రత కోణంలేదని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానం వల్ల ఉద్యోగి తన సర్వీస్ కాలంలో జమ చేసిన ప్రతినెల బేసిక్ ప్లస్ డిఏ లో 10 శాతం చొప్పున జమ చేసిన సొమ్మును ఎన్పీఎస్ ట్రస్ట్ కు బదిలీ చేసిన తర్వాతనే ఉద్యోగికి సర్వీస్ పెన్షన్ నిర్ణయించడం అనేది అత్యంత దారుణమైన చర్య అని దీన్ని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు.ఉద్యోగ ఉపాధ్యాయు లకు కంట్రిబ్యూషన్ లేకుండా పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని సుప్రీంకోర్టు నకారా కేసును గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుబసప్ప, టీపీటీఫ్ నాయకులు విజయ్ కుమార్, యూటిఫ్ నాయకులు జగన్మోహన్, అనురాధ పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకం



**జహీరాబాద్, జనవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం మండల వ్యవ సాయ అధికారి వెంకటేశం మాట్లాడుతూవ్యవసాయ పెట్టుబడి సహాయం పథకం యాసంగి 2024 - 25) 01.01.2025 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు దరఖాస్తు పెట్టుకోవ డానికి అవసరమైన పత్రాలు:

1. పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్
2. ఆధార్ కార్డు జిరాక్స్.
3. బ్యాంకు సేవింగ్ ఖాతాజిరాక్స్.
4. పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారం.

ఈ పత్రాలను మీ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారికి సమర్పించాలి. చివరి తేదీ 31.01.2025..

గమనిక (1) 01.01.2025 నాటికి భూ భారతి (ధరణి) పోర్టల్లో ఉన్న పట్టాదారుల డేటా రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతులకు సాయం అందించేందుకు భూమి పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీ ఎలా ఏ ) నుండి పొందబడింది. డిజిటల్ సంతకం అయినా రైతులు అర్హులు.

గమనిక (2) గతంలో రైతు బంధు పొందిన రైతులు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు..

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు**

**సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**గత ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం**

**నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డి**

**మెరుగైన పిఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ దే**

**శాసన మండలి సభ్యులు సేరి సుభాష్ రెడ్డి**

**ప్రజల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో**

**టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్**

**మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి**

**టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**



**మెదక్ (ప్రజాజ్యోతి )** ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు వీలైన ంత త్వరగా పరిష్కరించాలని పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ అధ్యక్షతన నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం మరియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని వారి పట్ల కనికరంతో ప్రభుత్వం వ్యవహరించాలని, ఉద్యోగుల వయోపరిమితి పెంపు అని ఊహాగానాలు వస్తున్న తరుణంలో పెంపు ఆలోచన ఉన్నట్లయితే తక్షణమే విరమించుకోవాలని, పాత పెన్షన్ విధానం అమలు కోసం, ఆదాయపు పన్ను పరిమితి పెంపు కోసం కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పార్లమెంటులో గళం విప్పి నా వంతు ప్రయత్నిస్తానని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని ఉద్యోగుల చేయుతతోనే జిల్లా అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతుందని జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం రాష్ట్రంలోనే మెదక్ జిల్లా అగ్రా స్థానంలో నిలిచిందని అన్నారు, ఉద్యోగులు ఎవరి ఒత్తిడికి తలవగ్గని విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలవుతున్నాయని అందుకు కారణమైన ఉద్యోగులను అభినందించారు. మునుముందు కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించుకుంటూ జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు, నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీతా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టీఎన్జీవో కీలక పాత్ర పోషించిందని గత ప్రభుత్వంలో ఉద్యోగులకు అన్ని రకాల న్యాయం జరిగిందని, సచివాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో స్వయంగా కెసిఆర్ గారి టీఎన్జీవో సంఘాన్ని కీర్తించిన సంఘటన గుర్తు చేశారు. శాసనమండలి సభ్యులు శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి అందజేసి ముఖ్యమంత్రి ఉద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకున్నారని అన్నారు. అంతకుముందు టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవి ప్రసాద్ మాట్లాడుతూ టీఎన్జీవోల సంఘం ఉద్యోగుల హక్కుల పరిరక్షణ సంక్షేమమే కాకుండా ప్రజల ఆశయాల ఆకాంక్షల మేరకు పోరాడిన ఏకైక సంఘం టీఎన్జీవో అన్నారు. జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఉద్యోగుల,నిరుద్యోగుల, విద్యార్థుల మరియు ప్రజల ఆకాంక్షల మేరకే జిల్లాకు సంబంధించి స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో మెదక్ జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చాలని, నీటిపారుదల శాఖ సర్కిల్ కార్యాలయాన్ని ఈ ఎన్ సీ ఇరిగేషన్ గజ్వేల్ యూనిట్ నుండి సి ఈ ఇరిగేషన్ సంగారెడ్డి యూనిట్కు అదేవిధంగా గత సంవత్సరం జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు తరలి వెళ్లిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కు తేవాలని ప్రధాన మూడు తీర్మానాలు రాష్ట్రానికి సంబంధించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, 317 జీవో ప్రకారం సుదూర ప్రాంతానికి బదిలీ అయిన ఉద్యోగులను న్యాయం చేకూర్చాలని, పెండింగ్ బిల్లులు, కరువు భత్యం ఇతర బకాయిలు మరియు ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగుల జీతభత్యాలు వెంటనే చెల్లించాలని, ఆదాయపు పన్ను పరిమితి 10 లక్షలకు పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఏడు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికే రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, పూర్వపు మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నూతన మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు శ్యామ్ రావు, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫణి రాజ్, ఫజలుద్దీన్, ఎం కె టి అర్షద్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు, పోతురాజు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నర్సింలు, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్, మెదక్ నర్సాపూర్ రామయంపేట్ తూప్రాన్ అల్లాదుర్ ఏడుపాయల వనదుర్గ మరియు చేగుంట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు రామా గౌడ్, శేషాచారి, ప్రభాకర్, శంకర్ గౌడ్, ధర్మాచందర్, సూర్య శ్రీనివాస్, రాకేష్, నిఖిల్ శ్రీనివాస్, ప్రశాంత్, విజయ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు యాదగిరి గౌడ్, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ కార్యదర్శి శేఖర్, వెటర్నరీ ఫోరం కార్యదర్శి లింగమూర్తి, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల, గ్రంథాలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు శంకర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయి యాదవ్, ప్రణయ్ శివరాం, తులసి రామ్, మహేందర్, విక్రమ్ స్వామి, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.


## మహిళ ప్రజా ప్రతినిధి పట్ల అమర్యాదగా నడుచుకోవడం ఎమ్మెల్యేకు తగదు



**- డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి**

**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**మహిళా ప్రజాప్రతినిధి అని విలువనివ్వకుండా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి పట్ల అమర్యాదగా నడుచుకోవడం ఎమ్మెల్యే సునీతా రెడ్డికి ఏమాత్రం తగదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఘాటుగా విమర్శించారు.మంగళవారం నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఆదివారం కౌడిపల్లి మండలం వెంకటాపూర్ ఆర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ప్రవర్తించిన తీరు బాగోలేదని మండిపడ్డారు.రాజకీయాల్లో మర్యాద అంటే ఏంటో సువాసిని రెడ్డిని చూసి నేర్చుకోమ న్నారు. ఎమ్మెల్యేకు పదవి పై ఉన్న శ్రద్ధ,పేదలకు మేలు చేయడంలో లేదని ఎద్దేవ చేశారు.బడుగు బలహీనవర్గాల ప్రజలతో ఓట్లు వేయించుకొని వారి సమస్యలను పరిష్కరించిన దాఖలే లేవన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసి న అభివృద్ధి శూన్యం,గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన ప్రభు త్వ కార్యాలయాలు తప్ప ఆమె అభివృద్ధి చేసింది ఏమిటని ప్రశ్నించారు.నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశాడ ని,మీరు చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపమ న్నారు.ప్రోటోకాల్ విషయంలో జరుగు తున్న రాద్ధాంతం మరే రాష్ట్రంలో లేదని పేర్కొన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధి కారంలో ఉండి సర్పంచులకు బిల్లులు చెల్లించలేక పోయారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన త ర్వాత వారికి బిల్లులు చెల్లించామని ఆయన గుర్తు చేశా రు.ఈ కార్యక్రమంలోమెదక్ జిల్లా గ్రంథాలయ సమస్య చైర్మన్ సుహాసిని రెడ్డి,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశం,కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ ఈ నెల 31న గద్దర్ జయంతి ఉత్సవాలు



**చిన్నకోడూర్ ,జనవరి 28 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫౌండేషన్ సం యుక్తంగా గద్దర్ 77వ జయంతి ఉత్సవాలను ఈనెల 31న రవీంద్ర భారతిలో నిర్వహిం చినట్లు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల పెద్ద లక్ష్మణ్ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద యం 11 నుంచి సాయంత్రం వరకు మూడు సెక్షన్ జరిగే కార్యక్రమాల్లో ప్రజాసంఘాలు కవులు .కళాకారులు రాజకీయ. సినీ ప్రముఖులు పాల్గొంటున్నారు. ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. సినీ దర్శకుడు శంకర్ ,ఫౌండేషన్ ప్రతినిధులు .పిఎస్ఎన్ మూర్తి భాస్కర్. శంకర్ ప్రో. సిద్ధోజిరావు కమలాకర్ వినోద్ కుమార్ .విజయ్ కుమార్ పాల్గొంటున్నారు. గద్దర్ కు పద్మ శ్రీ అవార్డు ఇవ్వలేమని, కేంద్ర హెూం శాఖమంత్రి ,బండి సంజీవ్, చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండిపడ్డారు.

## నేడు వెంకట్రావుపేటలో మాఘ అమావాస్య జాతర



**తొగుట జనవరి28 (ప్రజా జ్యోతి):** మండలం లోని వెంకట్రావ్ పేట గ్రామ శివా రులో కూడవెల్లి వాగుకు ఒడ్డున. పచ్చని పంట పొలాల చెంత. గుట్టల మధ్య వెలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం నాడు జరిగే జాతరాకు ముస్తాబైంది. మూడు వైపుల గుట్ట గుండ్లుండటం. ఈశాన్యం వైపు ద్వారం మాదిరిగా ఖాలీగా ఉండటం. ద్వారం ముందు వైపే ఈశాన్యం నుండి కూడవెల్లి వాగు ప్రవహించటం వాస్తు రిత్యా ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రతి ఏటా మాఘమామవాస్య సంద ర్భంగా ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కోరిన కోర్కెలు తీర్చే ప్రజల ఆరాధ్య దైవంగా భావించే కలియుగ భగవానుడు వెంకటేశ్వర స్వామి ని గ్రామం లోని వేణుగోపాల స్వామి దేవాయలం నుండి షావ ద్వారా ఊరేగింపు గా ఇక్కడికి తీసుకువోస్తారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు ఆలయం ప్రక్కనే ఉన్న యోగేశ్వరా లయం చుట్టూ మామిడి, కొబ్బరి ఆకులతో అలంకరించిన ఎడ్ల బండ్ల ఊరేగింపు పోతరాజుల ఆటపాటలతో కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహిస్తారు. మాఘమా మవాస్య సందర్భంగా భక్తులు కూడ వెల్లి వాగులో స్నానం చేసి దేవున్ని దర్శించుకుంటే పాపాలు, కష్టాలు తొలగిపోయి మంచి జరుగుతుంద నేది భక్తుల విశ్వాసం.జాతర కు తొగుట మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటారు.

## తుక్కాపూర్ లో సీఎం రేవంత్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చిత్రపాఠలకు క్షీరాభిషేకం



**తొగుట జనవరి 28 (ప్రజా జ్యోతి):**సీఎం రేవంత్ రెడ్డి. ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి.ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తుక్కాపూర్ గ్రామస్తులు .తోగుట.తుక్కాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహలక్ష్మి ద్వారా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినందుకుగాను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ కి మరియు తుక్కాపూర్ గ్రామం మల్లన్నసాగర్ ముంపు గ్రామం కావున తుక్కాపూర్ గ్రామస్థులను ఆదుకోవాలని మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి 237 ఇండ్లు సాంక్షన్ చేయించి తుక్కాపూర్ గ్రామాని ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి తుక్కాపూర్ అభివృద్ధికి దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కితుక్కాపూర్ గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తుక్కాపూర్ గ్రామపంచాయతీ వద్ద పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి.బుస నిరంజన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ లింగాల కృష్ణ ఊళ్లేంగల సాయి తుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు బర్రింకల స్వామి ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ చిక్కుడు భాస్కర్ చిక్కుడు గోపాల్ నాయకులు మధుసూదన్ రెడ్డి.చిక్కుడు స్వామి.కర్ణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరూ కళ్యాణ లక్ష్మీ పథకాన్ని మరియు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అర్హులైన వారందరూ కళ్యాణ లక్ష్మీ పథకాన్ని మరియు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- మరియు రూ 46,000 , ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్ ) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి .127 డివిజన్ ఇందిర గాంధీ నగర్ , బాచుపల్లి సాయి నగర్ చెందిన వాసులు జన శిరోమణి 60,000రూ, ఉమ 47,500 రూ CMRF-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు మరియు 127 డివిజన్ ఇందిర గాంధీ నగర్ మమత రూ. 1,00116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు . అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజ ల సంక్షేమ ధ్యేయంగా ప్ర భుత్వం పనిచేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్య క్షులు పెరికె శివ, త్రైలం శ్రీనివాస్, న్. ఎం. సి అధ్యక్షులు కొలన్ రాజ శేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్, అది రెడ్డి, లక్ష్మి రెడ్డి, మాధవి రాణి, నీల గుప్తా, చిన్నమ్మ, జానకి, ధనలక్ష్మి, కోమల, తదితరులు పాల్గొన్నారు.



# షాబ్ - ఇ - మిరాజ్ రాత్రి అంటే ఏమిటి.? ప్రాముఖ్యత పై విశ్లేషణ.!

**ప్రతి 100 సంవత్సరాలకు ఒకసారి. రజ్జబ్ 27. సోమవారం. ఇషా. అరుదైన సంఘటన.**

**కల్హే ర్.28. జనవరి ప్రజా జ్యోతి...** ఊ సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హే ర్ మండల కేంద్రంలో రాత్రి షబే మేరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ విశిష్ట కార్యక్రమానికి జామే మస్జిద్ మౌలానా మహమ్మద్ అబ్దుల్ లతీఫ్. సుభహానవతాల యొక్క సందేశాన్ని వినిపిస్తూ ముస్లిం లకు , మక్కా మరియు మదీనా యొక్క ప్రాముఖ్యత గురించి మాకు చెప్పబడింది, మేము ఈ రెండు పవిత్ర స్థలాలకు దగ్గరగా ఉన్న అనుభూతిని అనుభవిస్తాము. అయినప్పటికీ మస్జిద్ అల్-అక్సా యొక్క పవిత్రత ఎల్లప్పుడూ ముఖ్యమైన ప్రస్తావనను పొందదు - అందుకే రజబ్ 27వ తేదీని గుర్తుంచుకోవలసిన తేదీ! ఎందుకంటే 100 సంవత్సరాలకు ఒకసారి రజ్జబ్ 27. సోమవారం. ఇషా. మొహమ్మద్ ప్రవక్త గారికి పిలుపు వచ్చిన రోజు. ఈ తేదీ మానవ చరిత్రలో ఏ విధమైన సారూప్యత లేని ప్రయాణాన్ని సూచిస్తుంది మరియు మానవ గ్రహణశక్తికి మించిన అల్లా శక్తిని చిత్రీకరిస్తుంది.

**మీ జకాత్‌ను లెక్కించండి** ...షబ్ - ఇ - మిరాజ్ అంటే ఏమిటి ?షాబ్ - ఇ - మిరాజ్ , అల్-ఇస్రా వాల్-మిరాజ్ మరియు ది నైట్ ఆఫ్ మిరాజ్ అని కూడా పిలుస్తారు . ప్రవక్త ముహమ్మద్ కి అల్లాహ్ ప్రసాదించిన అత్యంత అద్భుత అనుభవాలలో ఒకదాన్ని చిత్రించడానికి ఈ పదాలు ఉపయోగించబడ్డాయి. ప్రవక్త తీవ్రమైన కష్టాలు మరియు బాధలను ఎదుర్కొంటున్న సమయంలో ఈ అద్భుతమైన ప్రయాణం జరిగింది. అతని జీవితంలో అత్యంత ప్రియమైన ఇద్దరు వ్యక్తుల పాస్‌తో అతని భావోద్వేగాలు పరీక్షించబడ్డాయి. దేవదూత జిబ్రాయిల్ (అస ) ప్రవక్త (స)ని నిద్రలేపి, బురాక్ అనే తెల్లగుర్రం వద్దకు తీసుకెళ్లి మస్జిద్ అల్-అక్సాకు తన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు ఇదంతా ప్రారంభమైంది . అల్-ఇస్రా వాల్-మిరాజ్ సమయంలో, జిబ్రాయిల్ (అ.స) బురాఖ్‌ను ఆపి, అల్లాహ్ (స్వత్) తన భక్తులకు తన అనుగ్రహాలను ప్రసాదించిన ప్రదేశాలను సందర్శించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి అనేక ప్రదేశాలలో ప్రార్థన చేయమని మా ప్రియమైన ప్రవక్త కి చెప్పారు. ప్రజలు. అల్లా మూసాతో మాట్లాడిన చెట్టు దగ్గర ప్రార్థన చేయడం నుండి, సినాయ్ పర్వతంపై ప్రార్థన చేయడం ద్వారా, అల్లాహ్ తోరా యొక్క ద్యోతకం, మూసా (అ.స) సమాధి మరియు ఈసా (అస) జన్మించిన బెత్లెహెమ్‌లో ప్రార్థన చేయడం ద్వారా. చివరకు మస్జిద్ అల్-అక్సాకు చేరుకున్నప్పుడు, ప్రవక్త (స) ఆదామ్ కాలం నుండి ఈసా కాలం వరకు అల్లాహ్ పంపిన ప్రతి ప్రవక్త యొక్క ఆత్మను అతని వెనుక ప్రార్థన చేయడానికి తీసుకురాబడిందని, తద్వారా వారు తెలుసుకుంటారు. శ్రేష్ఠత, ప్రవక్త ముహమ్మద్ ప్రతి ముస్లిం అర్హత ఉన్నవారు జకాత్ చెల్లించండి



**మిరాజ్ రాత్రి రెండవ భాగం** మిరాజ్ రాత్రి రెండవ భాగంలో, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జిబ్రాయిల్ (అ.స)తో కలిసి స్వర్గానికి చేరుకున్నారు. ఆరోహణ సమయంలో, అతను ఏడు ఆకాశాలలో ఎనిమిది మంది ప్రవక్తలను కలుసుకున్నాడు. ప్రతి ప్రవక్త ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం "ఓ పవిత్ర ప్రవక్త మరియు ధర్మబద్ధమైన సోదరా, స్వాగతం!"

%అతను చివరకు స్వర్గంలో అత్యున్నత స్థాయికి చేరుకున్నప్పుడు, అతను అల్లాహ్ యొక్క దైవిక సన్నిధికి, ఒంటరిగా సిద్రాతుల్ ముంతహా (ఎవరూ దాటలేని సరిహద్దు) వద్ద తీసుకురాబడ్డాడు - ఇక్కడే అల్లా ఈ ఉమ్మాకు తప్పనిసరి సలాహ్ బహుమతిని ఇచ్చాడు.

అల్-ఇస్రా వాల్-మిరాజ్ యొక్క పాఠాలను ప్రతిబింబిస్తుందిషబ్ - ఇ - మిరాజ్ పాఠాలను ప్రతిబింబించడం ద్వారా మరియు మన ఆరాధనలను మరియు సత్కార్యాలను పెంచుకోవడం ద్వారా మనం ఈ రాత్రిని స్మరించుకోవాలి. దాతృత్వం మరియు అవసరమైన వారికి అందించడం అనేది మంచి ముస్లింగా ఉండటానికి ప్రాథమిక విలువ, అందుకే ముస్లింలుగా మనం సహాయం చేయడానికి మనం చేయగలిగినది చేయాలి.మనలో చాలా మంది రంజాన్ కోసం వేచి ఉంటారు , కానీ మీరు రజబ్ - అల్లాహ్ మాసంలో ఇస్తే మీరు పొందే ప్రతిఫలం గురించి ఎప్పుడైనా ఆలోచించారా.

**ప్రాణాలను రక్షించండి** ప్రవక్త (స) ఇలా అన్నారు, 'రజబ్ అల్లాహ్ యొక్క నెల, షాబాన్ నా నెల మరియు రంజాన్ నా ఉమ్మత్ నెల'. అన్ని సవివరముగా తెలపడం జరిగింది ప్రపంచంలోని ఆడా మగా. తెలుపు నలుపు. చిన్న పెద్ద అందరూ దేవుని వద్ద సమానులేనని శాంతి సౌభాగ్యం సహోదర భావంతో అందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన ప్రసంగంలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జామే మజీద్ కమిటీ సదర్ మొహమ్మద్ హుద్బుద్దీన్. నాయబ్ సదర్ ఫహీమ్.... న్యాయ సలహా కోశాధికారి. మిర్జా అజీజ్ బేగ్. ప్రముఖ. కిరాత్ విధ్వాన్సుడు సయ్యద్ షరీన్ మా మొదలగు వక్తలు ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కవులకు, కళాకారులకు గద్దర్ కుటుంబానికీ క్షమాపణ చెప్పాలి

- ప్రజాకవి యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు సరికావు
- మీరు ఇచ్చే అవార్డులు రాజకీయ లబ్ధి, ఓటు బ్యాంకు కోసమే
- అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప
- ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్

పరిగి, జనవరి 28 (ప్రజాజ్యోతి):
కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డు ఇచ్చే విషయంలో ప్రజా గాయకుడు యుద్ధ నౌక గుమ్మడి గద్దర్ పై అవమానకర, అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే కవులకు కళాకారులకు, గద్దర్ కుటుంబానికీ క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ ( జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత) డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ మీడియా ముందు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గద్దర్ కు ఇచ్చేది లేదు..ఆయన ఒక నక్సలైట్ అని ఎంతో మందిని హత్య చేశాడని దుర్మార్గమైన వ్యాఖ్యలు చేసి గద్దర్ ను అవమానించడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మీరు గద్దర్ ను కౌగిలిచుకున్నప్పుడు నక్సలిజం గుర్తుకు రాలేదా ప్రశ్నిస్తూ అవార్డు గద్దర్ ఇవ్వకున్న పర్వాలేదు కానీ భారత ప్రభుత్వం పద్మా అవార్డు లను వివిధ రంగాల్లో విశేష కృషి చేస్తున్న వారికి కేంద్ర ప్రభుత్యం గౌరవంగా ఇచ్చే అవార్డును మా ఇష్టం ఉన్నోళ్ళకి ఇస్తాం అనడం కేంద్రా మంత్రి బండి సంజయ్ కు తగదని అన్నారు. ఈ దేశంలో గద్దర్ కమ్యూనిజం ఐడియాలజీని - అంబేద్కర్ ఐడియాలజీ కలిపిన మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని బహుజన చేతన్యం కోసం అలాగే దళిత బహుజన ప్రజలు అనుభవిస్తున్న కుల వివక్షత వెట్టి చాకిరి బానీస బ్రతుకుల నుంచి తన మాట, పాట, ఆటతో ప్రజలను చైతన్యం చేసి బానిస వేట్టి చాకిరి బ్రతుకుల నుంచి మార్పు తేవాలని తన శరీరంలో బుల్లెట్లు ఉన్నప్పటికీ ఆరోగ్యాన్ని లెక్క చేయకుండా తెలంగాణ ఉద్యమంలో ఊరురా తిరిగి కవులను కళాకారులను సబ్బండ వర్గాలను అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటి పైకి తీసుకువచ్చి తెలంగాణ కోసం విరోచితమైన పోరాటం చేసిన మహా నాయకుడు గద్దర్ అని గుర్తు చేస్తూ హాస్పటల్లో తుది శ్వాస విడిచే వరకు తన ఆట, పాట మాటతో ఉద్యమించిన ఉద్యమ సూర్యుడు గద్దర్ అని, భారతదేశంలోనే కాక దాదాపు అన్ని దేశాలలో ఒక కళాకారుడిగా ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న చరిత్ర ఒక గద్దర్ కే దక్కిందని తెలిపారు. మనదేశంలో అనేక భాషలలో తన మాట ,ఆట, పాట రూపంలో ఎంతోమంది కళాకారులకు పురుడు పోసిన గద్దర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి కొన్ని కోట్ల మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చోటు దక్కించుకున్న మహనీయుడు గద్దర్ ప్రజలు ఇచ్చిన అవార్డే గొప్ప అవార్డు మీ ప్రభుత్వ పాలకులు రాజకీయ ఓటు బ్యాంకు కోసం మీకు మంచిగా ఉండే వారికి, మీ మాట విని బానిసగా ఉన్న వారికే డబ్బులకు అమ్ముకునే మీరిచ్చే అవార్డు యుద్ధ నౌక గద్దర్ కు అవసరం లేదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి గద్దర్ కుటుంబానికి క్షమాపణ చెప్పాలని, గద్దర్ మరణించినప్పుడు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గద్దర్ గురించి వారు చేసినటువంటి రచనలు, సాహిత్యం గురించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన విషయం బండి సంజయ్ మర్చిపోయినట్టున్నారు అని అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ముత్తప్ప ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్ (జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత) కేంద్రమంత్రి బండి సంజయ్ కి గుర్తు చేస్తున్నాం తెలిపారు. గద్దర్ కుటుంబానికి అలాగే కవులకు క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా శాఖ పక్షాన తెలియజేస్తున్నాం అని లేని పక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా మండల, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా, కవులు కళాకారులు ప్రజా సంఘాలందరితో కలిసి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.





# కల్హేర్ మండల రైతులకు ముఖ్య సూచన. విస్తరణ అధికారిని సంతోష.



**కల్హే ర్. 28. జనవరి ప్రజా జ్యోతి....** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రానికి చెందిన ప్రతి రైతు జనవరి 25 వరకు నూతనంగా చేయించుకున్న పట్టా పాస్ బుక్ కలిగిన వారు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి సంతోష రైతులకు సూచించారు. కల్హేర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా పథకం దరఖాస్తులు స్వీకరించారు. ఎవరైనా మిగిలిన వారు ఉంటే కొత్తగా పట్టా పాస్బుక్ పొందిన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులు జతపరచాలని తెలిపారు.

# ఆహ్లాదకరంగా సాగిన అయెస్టార్ కిడ్స్ ప్లే స్కూల్ ఆరో వార్షికోత్సవం



**నేటి బాలలే రేపటి పౌరులు- దరువు అంజన్న**

**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి ):** నేటి చిన్నారులే రేపటి భవిష్యత్తుకు పునాదులు అని దరువు అంజన్న అన్నారు.అయెస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు, గత ఆరు సంవత్సరాలుగా స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు, ధనార్జన ధ్యేయం కాకుండా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విశిష్ట సేవలందిస్తున్న స్కూల్ యాజమాన్యం వాసవి, భాగ్యలను పేరుపేరునా అభినందించారు. మరో అతిథిగా పాల్గొన్న కళాకారుడు వెంకటాచారి తన ఆటపాటలతో తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి చాటి చెప్పారు, పిల్లలను సెల్ ఫోన్లుకు దూరంగా ఉండేలా చూడాలని ఆయన హితువు పలికారు.


ఈ సందర్భంగా చిన్న పిల్లలు చేసిన నృత్యాలు అలరించాయి, ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మరియు తల్లిదండ్రులు పిల్లల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో స్కిట్ రూపంలో వేసిన ప్రదర్శన అందరిని ఆకర్షించింది. వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన అర్చన, వినీశ్ లు తన చమత్కారమైన మాటలతో సబికూల్ని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, మురళి చారీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "శ్రీనిధి గ్లోబల్ స్కూల్" యాన్యువల్ డే సెలబ్రేషన్స్



**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి ):** మన చరిత్ర, సంస్కృతి - సాంప్రదాయాలను నాటక ప్రదర్శన ద్వారా నేటి తరానికి తెలిసేలా విద్యార్థులను ప్రోత్సహించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి నా అభినందనలు : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఐడిపిఎల్ లోని ఎంపిఆర్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన శ్రీనిధి "గ్లోబల్ స్కూల్ అన్యువల్ డే" వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో 30 నిమిషాల నిడివితో ప్రదర్శించిన "సంపూర్ణ రామాయణం" నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాటాడుతూ... మన చరిత్ర, సంస్కృతి - సాంప్రదాయాలను నేటి తరానికి తెలిసేలా సంపూర్ణ రామాయణం నాటక ప్రదర్శనలో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు నా అభినందనలు. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరమని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, నాయకులు ఎర్వ సాయి కిరణ్, శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ డాక్టర్. నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం మహోత్సవానికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆహ్వానించిన ఆలయ కమిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు బుచ్చిరెడ్డి,రాజు,వేణు, కళ్యాణ్ మరియు టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ భరత్ గౌడ్

## గద్దర్ ను విమర్శించడం తెలంగాణ ఉద్యమాన్ని కించపర్చడమే



### గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బండి సంజయ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**కరీంనగర్ బ్యూరో, జనవరి 28, (ప్రజాజ్యోతి) :** ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి నిన్న కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బండి సంజయ్ వెనక్కి తీసుకుని భేషరతుగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు డిమాండ్ చేశారు.ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన యుద్ధ నౌక గద్దర్ పై అర్ధరహితంగా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. బీజేపీ నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డ్ ఇవ్వాలా అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారన్నారు. బీజేపీ చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసని గాంధీని చంపిన గాడ్సేది బీజేపీ ఆర్ఎస్ఎస్ కాదా అని వారు ప్రశ్నించారు. వాస్తవానికి బీజేపీ ది హత్యారాజకీయాల చరిత్ర అని వారు ఎద్దేవా చేశారు.దేశంలో హిందూత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలలో మారణహోమం చేసిన బీజేపీ ఈ దేశానికి ప్రమాదమని వారు ఉద్ఘాటించారు.దేశ స్వాతంత్ర్యం లో బీజేపీ పాత్రే లేదని, దేశంలో జరిగిన ఏ పోరాటంలో బీజేపీ పాత్ర లేకున్నా చరిత్రను వక్రీకరించడంలో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తూ దేశంలో మత అజెండాతో అవలంభిస్తున్నారని అన్నారు. అందుకే బండి సంజయ్ బహిరంగంగా వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్, రాష్ట్ర సమితి సభ్యులు భోనగిరి మహేందర్ , కరీంనగర్ జిల్లా కన్వీనర్ లంకా దాసరి కళ్యాణ్, నేతలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రామగుండం అధ్యక్షునికి ప్రోటోకాల్ చైర్మన్ పరామర్శ



**గోదావరిఖని , జనవరి 28(ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతున్న రామ గుం డ ం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ను పార్టీ ప్రోటోకాల్ చైర్మన్,ప్రభుత్వ సల హా దారు హర్కర వేణుగోపాలరావు పరామర్శి ంచారు.మంగళవారం గోదావరిఖని విటల్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు.ధైర్యంగా ఉండా లని,అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తామని హర్కర భరోసా ఇచ్చారు.

## అపరాల పంటల సాగుపై రైతులకు అవగాహన



**కొడిమ్యాల,జనవరి 28,(ప్రజాజ్యోతి):** అపరాల పంటల సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు.మండలం పూడూర్ గ్రామ రైతు వేదికలో ఈ కార్యక్రమం నిర్వహించారు.వేసవిలో అపరాల పంటల సాగు,యాజమాన్య పద్దతులపై శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ లో రైతులకు వివరించడం జరిగింది.రైతులు వెల్మల రామిరెడ్డి,ప్యాక్స్ ఛైర్మెన్ బండ రవీందర్ రెడ్డి అపరాల సాగుకి సంబంధించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను నేరుగా శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకొనే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఏఈవో లు రాజేష్,శ్రీలత,గ్రీష్మ,ప్రశాంత్ వ్యవసాయ విద్యార్థినులు,రైతులు పాల్గొన్నారు.

## ఉత్తమ నర్సింగ్ అధికారి సుద్దాల సుజాత కు సన్మానం



**మెట్ పల్లి, జనవరి28, ప్రజా జ్యోతి:** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సుద్దాల సుజాత కి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ నర్సింగ్ అధికారిగా ప్రశంస పత్రం ప్రధానం చేయగా నేడు జగ్గాసాగర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, గ్రామస్తులు ఆద్వర్యంలో శాలువా తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుల్ల జగన్ గౌడ్, డాకురి వెంకటేష్, గొల్లపల్లి రాజెంధర్ , కొమ్ము రవింధర్ , డబ్బ గంగారెడ్డి , బొమ్మెన రఘుపతి మరియు ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన ఆర్ట్స్ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, జనవరి 28, (ప్రజాజ్యోతి) :** శాతవాహన విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ కళాశాలలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార రవికుమార్, ఓఎస్డి డాక్టర్ హరికాంత్ తో కలిసి నూతనంగా కొనుగోలు చేసిన 15 కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అన్ని రంగాలలో దూసుకు వెళ్తుందని అందుకే కళాశాలలకు కంప్యూటర్లు మంజూరు చేస్తున్నామని ఆర్ట్స్, సామాజిక, సాంఘిక శాస్త్ర విద్యార్థిని విద్యార్థులు సామాజిక పరిజ్ఞానంతో పాటు ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో డిజిటల్ వేగంతో దూసుకు వెళ్లాలని కంప్యూటర్ విషయపరిజ్ఞానం ఎంతో అవసరమని కొన్ని విభాగాలలో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ కోర్సులు కూడా ఉన్నాయని విద్యార్థులు వీటితో మరింత సాంకేతికత వైపు దూసుకు వెళ్లాలంటే కంప్యూటర్లు అవసరమని తమ తరగతులతో పాటు సామాజిక అవసరాలను గూర్చి కూడా విద్యార్థులు అధ్యయనం చేయాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య





రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం సాంకేతికత విప్లవంతో ప్రపంచాన్ని అరచేతితో మార్చవచ్చని దానికి కంప్యూటర్లు చాలా అవసరమని ముఖ్యంగా సామాజిక శాస్త్రాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఓఎస్డి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో అందరూ కంప్యూటర్లను ఉపయోగించాల్సి వస్తుందని విద్యార్థులు శ్రద తో వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత మాట్లాడుతూ ఈ ల్యాబ్ తో సామాజిక శాస్త్ర, తెలుగు, ఉర్దూ విభాగ విద్యార్థిని విద్యార్థులు లబ్ధి పొంద నున్నారని సరైన సమయంలో కళాశాలకు కంప్యూటర్లు మంజూరు చేసిన ఉపకులపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వివిధ విభాగాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# గద్దర్ పోరాటాన్ని ప్రధాని మోడీ పొగిడింది మర్చిపోయావా బండి సంజయ్

పిచ్చి ప్రేలాపనలు చేస్తే పిచ్చాసుపత్రిలో చేరడం ఖాయం...
గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి...
గాడ్సే కు భారతరత్న ఇవ్వాలనే రకం బండి సంజయ్...
బిజెపికి పాట పాడిన వాళ్లకే పద్మ అవార్డులు ఇస్తారా...?
గద్దర్ ను ఆలింగం చేసుకున్నప్పుడు ఆయన భావాజాలం గుర్తుకు రాలేదా...?
కార్పొరేటర్ వా కేంద్ర మంత్రివా...?... సోయిలేకుండా మాట్లాడితే ఎలా...?
కేంద్ర మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలి..
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్?



**కరీంనగర్ బ్యూరో, జనవరి 28, (ప్రజాజ్యోతి) :** ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ ను ఆ పార్టీ అధిష్టానం కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఇయ్యమని చెప్పడానికి బండి సంజయ్ ఎవరని ప్రశ్నించారు. నీకు గద్దరు గురించి మాట్లాడే కనీస అర్హత లేదని పేర్కొన్నారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నక్సలిజం ద్వారా పేదలకు భూ పంపిణీ జరగడం నువ్వు ఓర్వలేకనా.. బడుగు బలహీన వర్గాల కోసం వారు చేస్తున్న పోరాటం నువ్వు సహించలేవా.. బండి సంజయ్ అని రాజేందర్ రావు నిలదీశారు. గాంధీని చంపిన గాడ్సే కు భారతరత్న ఇవ్వాలనే రకం నీది అన్నారు. గాడ్సే బుల్లెట్లు ఛాతిలో ఉండగా చివరి నిమిషంలో కూడా హే రామ్ అంటూ తనువు చాలించిన అసలు సిసలైన హిందూ గాంధీ అని కొనియాడారు. బండి సంజయ్ నీలాగా రామున్ని, దేవున్ని, ఆలయాన్ని, ధర్మాన్ని, దీప ధూపాలను, భక్తిని, పూజలను, నైవేద్యాన్ని ఓట్ల కోసం వాడుకునే నీచ సంస్కృతి నుంచి పుట్టినాయన కాదని స్పష్టం చేశారు. హిందువులపేరిట వారి జపం చేస్తూ ఓట్లు దండుకునే రకం నీది అని మండిపడ్డారు. బిజెపికి చెందిన బీహార్ డిప్యూటీ సీఎం సుశీల్ కుమార్ మోడీ, బిజెపి నేతలు అరుణ్ జైట్లీ, సుష్మా స్వరాజ్, రామ్ నాయక్, ఓ రాజగోపాల్, మనోహర్ పారికర్, సుందర్లాల్ పట్వా, మురళీ మనోహర్ జోషి, మరియు అనేకమంది నేతలు సంఘ్ పరివార్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఈ దేశం, నీ సొంతం, మీ భావాజాలం సొంతం కాదు అని పేర్కొన్నారు. భిన్నమైన జాతులు, భిన్నమైన అభిప్రాయాలు, భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న భాషలు, భిన్న సంస్కృతులు కలది ఈ భరతమాత అని మర్చిపోయా బండి సంజయ్ అని రాజేందర్ రావు ప్రశ్నించారు. పిచ్చి ప్రేలాపనలు చేస్తే బండి సంజయ్ పిచ్చాసుపత్రికి పోవాల్సి వస్తుందని ఎద్దేవా చేశారు. రోజు రోజుకు ఏమి చేస్తున్నారో, ఆయన ఏమి మాట్లాడుతున్నారో ప్రజలకే అర్థం కావడం లేదని అన్నారు. గద్దర్ చనిపోయినప్పుడు ఆయన పోరాటాన్ని పొగుడుతూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని నరేంద్ర మోడీ రాసిన లేఖ విషయాన్ని బండి సంజయ్ మర్చిపోయారా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరిని కదిలించిన వ్యక్తి గద్దర్ అని, తెలంగాణ ఉద్యమంలో సంజయ్ పాత్ర ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ రాముల వారి మీద ఒట్టు వేస్తావా రాజ్యాంగం మీద ఒట్టు వేస్తావా కేంద్ర మంత్రిగా చేస్తున్న వ్యాఖ్యలు దురుద్దేశంతోనే చేస్తున్నట్లు అర్థమవుతుందని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా రోజుకు ఒక అంశంపై రెచ్చగొట్టడం దారుణమని, వీటి ద్వారా ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.బిజెపికి పాట పాడిన వారికి ఆ పార్టీకి జై కొట్టిన వారికే పద్మ అవార్డులు ఇస్తారా అని బండి సంజయ్ ని రాజేందర్ రావు ప్రశ్నించారు. మరి నక్సల్స్? భావజాలం నుంచి వచ్చిన ఈటల రాజేందర్?ను బీజేపీలో ఎందుకు చేర్చుకున్నారని నిలదీశారు. సంజయ్? కార్పొరేటర్ రా కేంద్ర మంత్రా అని ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి భావాజాలం ఉన్న వారికే పద్మ అవార్డులు ఇస్తామన్నట్లు ఆయన కామెంట్లు ఉన్నాయని విమర్శించారు. నాడు పరేడ్ గ్రౌండ్ లో మోడీ మీటింగ్ కు గద్దర్ వచ్చిన విషయం బండి సంజయ్ కుమార్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా ఇవ్వాల్సిన పద్మశ్రీ అవార్డులపై సంజయ్ వ్యాఖ్యలు చేసి మోడీ ప్రభుత్వాన్ని దిగజార్చారని ఆరోపించారు. గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాడు బిజెపి నేతలు గద్దర్ ను ఆలింగనం చేసుకున్నప్పుడు ఆయన భావజాలం బీజేపీ నేతలకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిజెపి వారికే పద్మశ్రీ అవార్డులు ఇవ్వాలని ఏమైనా రాజ్యాంగంలో ఉందా అని నిలదీశారు. గద్దర్ ని అవమానించినట్లు మాట్లాడిన బండి సంజయ్ గద్దర్ కుటుంబనికి క్షమాపణ చెప్పాలని వెలిచాల రాజేందర్? రావు డిమాండ్ చేశారు.

## చొప్పదండి లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్



**చొప్పదండి, జనవరి 28 ( ప్రజా జ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్ ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రాంత సంఘటన కార్యదర్శి తోట లవన్ కుమార్, విభాగ్ కన్వీనర్ అజయ్ , జిల్లా కన్వీనర్ పూసల విష్ణు , నగర కార్యదర్శి భీమ నతిని వరుణ్, స్పోర్ట్స్ కన్వీనర్ పిట్టల శ్రీనివాస్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. తోట లవన్ కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగానే చొప్ప దండి లో ఈ పోటీలు జరుగుతున్నాయ న్నారు.ఈ అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశం యువకులను మానసికంగా, శారీరకంగా దృఢపరచదానికేనన్నారు. అందుకే విద్యార్థులను మైదానాలకు మరల్చుతున్నామన్నారు. ప్రస్తుత సమాజంలో యువకులు ,విద్యార్థులు ముత్తు,మాదకద్రవ్యాలు, మొబైల్ ఫోన్స్ కి అలవాటు పడి గ్రౌండ్లకి దూరమయ్యారు. ఒంటరితనానికి అలవాటు పడుతూ విద్యార్థులు సమాజం లో కలివిడిగా ఉండలేక చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలెన్నో ఉన్నా యన్నారు.కాబట్టి వివేకానంద,సుభాష్ చంద్ర బోస్ లాంటి మహ నీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు శరీరక ధృఢత ్వంతోనే మానసిక దృఢత్వం లభిస్తుందని అలాగే విద్యార్థి స్పోర్ట్స్ మెన్ స్పిరిట్ తో జీవితంలో గెలుపోటములు సహజమని కష్టపడితే ఫలితం తప్పక లభిస్తుందని ఇలా ప్రతి ఆట మనకు స్ఫూర్తి నిసు ్తుందని కావున ప్రతి విద్యార్థి పాల్గొని ఈ ఖేలో భారత్ అభియాన్ ని విజయవంతం చెయ్యాలని కోరారు.జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ రాజు ,నాయకులు అజయ్, వెంకటేష్, కుమార్, చింటూ, సిద్ధార్థ , ప్రశాంత్ , నిఖిల్ , సంజయ్,మహేష్ , శ్రీహరి, స్వతివిక్, తదితరులు పాల్గొన్నారు.

## చలో మెట్పల్లి బౌద్ధ మహా సభ విజయవంతం చేయండి



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 28, ప్రజా జ్యోతి :** ఫిబ్రవరి రెండవ తారీఖు ఆదివారం రోజున పట్టణంలో నిర్వహించే బౌద్ధ మాసభకు రావాలని ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ జిల్లాల నుండి పల్లె పల్లె నుండి బుద్ధిష్ట సభ్యులు సభకు రావాలని కోరుతూ మెట్పల్లి అంబేద్కర్ పార్కులో కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, నవయాన బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో బౌద్ధ సభ నిర్వహించడం జరుగుతుంది.ఈ బౌద్ధ సభ కార్యక్రమంలో బీహార్ రాష్ట్రము నుండి వచ్చిన బౌద్ధగురువులు బంతే సత్య బోధి, బంతే నాగ్ ధమ్మ రక్షక్, బుద్ధా రతన్ బుద్ధుడి బోధనలపై బోధన చేస్తారు,ఇతర జిల్లా నుండి వస్తున్న బౌద్ధ వాదులు ప్రసంగిస్తారు.డా అంబెడ్కర్ రచించిన (బుద్ధ అండ్ దమ్మ) తెలుగు అనువాద పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమని విజయవంతం చేయాలని బౌద్ధ గురువులు, నవయాన బుద్ధిస్ట్ సొసైటీ అధ్యక్షులు నీరటి నరేందర్, దయ్య రఘు,గోరుమంతుల సురేందర్, వెల్లుల్ల సాగర్, పాలెం అశోక్,మోర్తాడ్ రాజు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన బీసి లను సంఘటితం చేస్తూ ఏకం చేస్తాం



బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్

**ఇల్లందకుంట,జనవరి28, ( ప్రజాజ్యోతి) :** గ్రామ గ్రామాన సంస్థగత నిర్మాణం చేసి బీసీల ఉద్యమ పోరాటాన్ని బలోపే తం చేస్తామని, ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగురవేస్తామని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు... మంగళవారం బీసీ ఆజాది ఫెడరేషన్ ఇల్లందకుంట మండల అధ్యక్షులుగా కనగర్తి గ్రామానికి చెందిన మారబోయిన అంజిబాబు యాదవ్ ను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు...ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీసీలను సంఘటితం చేస్తూ సంస్థాగతంగా నిర్మాణం చేస్తామని సంస్థాగత నిర్మాణంతో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. జనాభాలో 52%నికిపైగ ఉన్న బీసీలు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి చేయడమే దేశ అభివృద్ధి అవుతుందని అన్నారు, బీసీలకు విద్య, ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో జనాభా ప్రాతిపదికన వాటకోసం, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాప్త కుల గణన కోసం, బీసీ అట్రాసిటీ చట్టం కోసం నిరంతరం పోరాడుతామని రాజీలేని ఉద్యమాల వలన బీసీల హక్కుల సాధనే తమ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలకమరి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, జమ్మికుంట మండల అధ్యక్షులు వేల్పుల చంద్ యాదవ్, మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు అన్నబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలి








జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్థాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 8వ డివిజన్, వై యస్ ఆర్ నగర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్.



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ, చికిత్స పొందిన 8వ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు మిరియాల అనూషకు సీఎం సహాయనిధి నుండి మాంజరురైనా చెక్కును స్థానిక డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు కొత్తపల్లి పుష్ప అందచేశారు. నిరుపేదలు ,ఆర్థికంగా వెనుకబడిన తరగతులకి ప్రభుత్వం అందించే సహాయలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదారం స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.

## టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామయ్య డిమాండ్.




**కారేపల్లి, జనవరి 28, ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని మాదారంలో గల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని టియు సి ఐ (TUCI) జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లి లో ధరావత్ సక్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామయ్య మాట్లాడుతూ ఒకప్పుడు మాదారం స్టీల్ ప్లాంట్ వందలాది మందికి ఉపాధి చూపిన స్టీల్ ప్లాంట్ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు, కళకళలాడిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుపరం చేయడానికి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అదానికి, అంబానిల కి అప్పజెప్పడం కోసం నష్టాల పేరున దివాలా తీయించే విధానం మోడీ ప్రభుత్వం యొక్క దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు కార్మిక మంత్రి లేకపోవడం శోచనీయమని వారన్నారు. వెంటనే రాష్ట్ర కార్మిక మంత్రిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పనిచేస్తున్న హమాలీ మోటారు భవన నిర్మాణం గ్రామపంచాయతీ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. దేశ ఉత్పత్తి రంగంలో కీలకంగా మారిన కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికి గురవుతున్నారని వారు ఆరోపించారు, కావున రాబోయే కాలంలో వారి సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(TUCI) కార్మిక సంఘం పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి వారి హక్కుల కోసం పోరాడుతామని ఈ పోరాటాలలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు. ఈ సమావేశంలో టి యు సి ఐ నాయకులు ఎస్కే పాషా, బాదావత్ వీరు, నరాటి వెంకటేశ్వర్లు, జోగా నాగేశ్వరరావు, సంపత్, రవి, ఏ ఐ కేయూఎస్ డివిజన్ అధ్యక్షులు తేజ, ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ గ్రామంగా కొత్త తండా ఎంపిక పట్ల కృతజ్ఞతలు.

ధరావత్ వినోద్ నాయక్.



**కారేపల్లి, జనవరి28, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేసిన నాలుగు పథకాల అమలు కొరకు పైలెట్ గ్రామంగా మండల పరిధిలోని కొత్త తండా గ్రామ పంచాయతీ ని ఎంపిక చేయడం పట్ల వైరా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ధారావత్ వినోద్ నాయక్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో వినోద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా కొత్త తండాను ఎంపిక చేశారు అన్నారు. ఎంపిక చేసిన రైతు భరోసా లబ్ధిదారులకు సంబంధించిన పెట్టుబడి సహాయం జమైనట్లు తెలిపారు. 91 మంది లబ్ధిదారులు నగదును పొందారన్నారు. ఇతర పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు సైతం ప్రభుత్వ ఇచ్చిన హామీ నెరవేర్చిందని పేర్కొన్నారు.

# మార్చి 31వరకు సిపిఆర్ యంఎస్ -ఎన్ఈ కార్డుకు అవకాశం



**ఇల్లందు, జనవరి 28, ప్రజా జ్యోతి:** మార్చి 31వరకు సిపిఆర్ యంఎస్ -ఎన్ఈ కార్డుకు అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జియం విసం కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో పనిచేసి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ యంఎస్ (హెల్త్ కార్డు) ఇంకా తీసుకోని మాజీ ఉద్యోగులకు సింగరేణి సంస్థ చివరి అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం 10వ వేజ్ బోర్డు, అంతకముందు వేజ్ బోర్డులలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ఈ అవకాశం పొందడానికి అర్హులని తెలిపారు. సిపిఆర్ యంఎస్ -ఎన్ఈ అభ్యర్థిత్వం పొందేందుకు రూ. 60 వేలు చెల్లించి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏదైనా కారణాల వలన ధరఖాస్తు చేసుకొని వారికి సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కల్పించిదని, ఇల్లందు ఏరియా విశ్రాంత ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మండలంలో జరుగుతున్న మైనింగ్ అక్రమాల పైన ఏడికి ఫిర్యాదు

బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రఘునాథపాలెం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ పై మైనింగ్ శాఖ ఏడి సాయినాథ్ కి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో కూడా రఘునాథపాలెం మండల కేంద్రంలో అక్రమంగా మైనింగ్ నిర్వహించి రాజకీయ పార్టీలు విచ్చలవిడిగా ఎన్నికలలో కోట్ల రూపాయలు ఖర్చు చేసిన విషయం ఖమ్మం జిల్లా ప్రజలకు తెలిసిందేనని, ఈ విధంగా అక్రమంగా కొందరు మైనింగ్ నిర్వహించటం వలన గుట్టలు సహజసిద్ధమైన ప్రకృతి వన్యప్రాణులు సర్వనాశనమైపోతున్నాయని దీనిపై చర్య తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి %ఎ+% ఇన్ఫ్రా అనే కంపెనీకి మాత్రమే పర్మిషన్లు నేషనల్ హైవే కి మట్టి తోలటం కోసం కేటాయించారని కానీ అక్కడ అనేకమంది పదుల సంఖ్యలో మిషన్లు వందల సంఖ్యలో టిప్పర్లను పెట్టి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మైనింగ్ ఏడి సాయినాథ్ మాట్లాడుతూ ఈ విషయం తన దృష్టికి వచ్చిందని కొంత సిబ్బంది కొరత వల్ల నిరంతరం పర్యవేక్షణ చేయటం కొంత ఇబ్బంది జరుగుతుందని అక్కడ కేవలం హెచ్ జి అనే కంపెనీకి మాత్రమే పర్మిషన్లు ఇవ్వడం జరిగిందని చట్ట వ్యతిరేకంగా ఎవరైనా అక్రమ మైనింగ్ చేసినట్లయితే సర్వే నిర్వహించి హద్దులలో కాకుండా వేరే చోట అక్రమంగా మట్టి తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు తెలియపరిచారు,లిఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రఘునాథపాలెం బిజెపి మండల అధ్యక్షులు గుత్త వంశీ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు కృష్ణ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# దాతల సహాయ,సహకారాలకు అభినందనీయం.

కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి.



**కారేపల్లి,జనవరి 28,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కు సంబంధించి విద్యార్థులకు స్వచ్ఛందంగా బహుమతులకు విరాళం అందజేయడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులకు అందజేసిన బహుమతులకు సురేష్ బాబ్ దంపతులు విరాళం ఇవ్వగా,ఉషూ పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన జయవంత్ కు స్థానిక డాక్టర్ రాఘవులు 5 వేల రూ. బహుమానంగా అందజేశారన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసి వారిని మరింత ఉత్తేజపరిచిన దాతలకు కళాశాల బృందం అభినందనలు తెలుపుతూ వారిని ఘనంగా సత్కరించారు.

# షేక్ షఫీని పరామర్శించిన రాందాస్ నాయక్.



**కారేపల్లి, జనవరి 28, ప్రజా జ్యోతి:**సింగరేణి మండలంకేంద్రం కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ షఫీ గుండె సమస్యతో హైదరాబాదులోని కేర్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ చికిత్స చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి హైదరాబాదు హాస్పటల్లో షఫీ, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయం చేసి వారికి వారి కుటుంబానికి అండగా ఉంటాననీ, అలగానే ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో మేదరి టోనీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఎండి హనీఫ్, మజీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాల అభిషేకం



**టేకులపల్లి, జనవరి28, ప్రజాజ్యోతి :**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసా పథకాన్నిఅమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండలంలోనిఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రైతులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12000/- చొప్పున రైతుల అకౌంట్లలో మొదటి విడతగా 6000/- ఆరు వేల రూపాయలు జమచేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం రైతు సోదరులందరికీ స్వీట్లను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తినిపించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ,మండల అధ్యక్షులు దేవా నాయక్ ,మండల నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్,ఈది గణేష్,చంధర్సింగ్,పోశాలు,సర్దార్, బానోత్ రవి,భద్రు, ఈశ్వర్,మూడ్ గణేష్, మంగీలాల్, లక్ష్మయ్య,మచ్చా సుధాకర్, బండ్ల రజినీ,సరిత, చంద్రకళ, రజియా, సురేందర్,శివాజీ, హనుమంతు,మురళీ, రవీందర్ సింగ్,బొడ్డు అశోక్, నరసింహారావు,అనిల్, రైతు సోదరులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి





**ఇల్లందు, జనవరి 28, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయడానికి హర్షిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రాళ్లు, రప్పలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ భూములకు కూడా రైతుబంధు ఇచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం అందిస్తున్నారన్నారు. సాగు చేసుకుంటున్న నిజమైన రైతులకే రైతు భరోసా అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల మాదిరిగా తీసుకెళ్తున్నారని కొనియాడారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులన్నిటిని పరిష్కరిస్తామని స్పష్టం. చేశారు. ప్రజలు ఎటువంటి అపోహలు, భయాందోళనలకు గురికావద్దని సూచించారు. ప్రజలకు అనువైన పాలన అందుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు నేరుగా అర్హులైన లబ్ధిదారులను కలిసి ఆ పథకాలు వారికి అందే విధంగా కృషి చేయాలని సూచించారు. మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకు ముందు పట్టణంలోనీ గోవింద్ సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు ఎడ్ల బండ్లతో భారీ ర్యాలీ నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అనసూర్య, నాయకులు దొడ్డ డానియల్, పులి సైదులు, మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, మండల రాము, కాకటి భార్గవ్, చిల్లా శ్రీనివాసరావు, ఉల్లింగ సతీష్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై కళాజాత.

**సత్తుపల్లి జనవరి28 ప్రజా జ్యోతి.:** ఖమ్మం జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు వైద్యంపై గంగారం పిహెచ్సి పరిధిలోని డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో రామ గోవిందపురం,కిస్టాపురం గ్రామాలలో పోలూరి రాము బృందం చే మంగళవారం వైద్యంపై కళాజాత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం,పరీక్షలు, టీకాలు, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం వలన గ్రామాల్లోని ప్రజలు జాగ్రత్తగా వహిస్తారని సీజనల్ వ్యాధులు ప్రజలకుండా, ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమంలో గంగారం సిబ్బంది వేణుగోపాల్, వెంకటేశ్వరరావు,ఆశాలు పాల్గొన్నారు.

# వన్ ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

ఊహించని రీతిలో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమతో ఒప్పందం కోసం ముందుకు వచ్చాయని, రాష్ట్రంలోని యువతకు ఈ ఒప్పందాల ద్వార ఉపాధి దొరుకుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి సింగపూర్ తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, మన విద్యార్థులు సింగపూర్ కు వెళ్లి శిక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ ఆర్థిక స్థితిని దెబ్బకొట్టేందుకు ఎందరో ప్రయత్నిస్తున్నారని, కానీ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించడం గర్వించదగ్గ విషయమన్నారు. హైదరాబాద్ కు పెట్టుబడులు రాకుండా చేయాలని కుట్రలు చేశారని, ఎన్నో అపోహలు, అనుమానాలు సృష్టించారన్నారు. పక్కా ప్రణాళికతో దావోస్ కు వెళ్లాం కనుకే అన్ని పెట్టుబడులు సాధించామని సీఎం అన్నారు. 13 నెలల్లో రూ.లక్షా 80వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని సీఎం మరోమారు పునరుద్ఘాటించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమిలో చేర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కిల్ యూనివర్శిటీ స్థాపనతో యువతకు నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తామన్నారు. ప్రస్తుతం పెట్టుబడుల రాకతో, తెలంగాణ నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పనతో పాటు ఉపాధి అవకాశాలు చేరువ అవుతాయన్నారు. గతం కంటే 4 రెట్లు ఎక్కువగా పెట్టుబడులు సాధించడం తనకు ప్రజలు ఇచ్చిన బృహత్తర అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు.

**పైశాచిక ఆనందం పొందారు..**

"విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై పూర్తి విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇదో అద్భుత పరిణామం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణకు భారీగా పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన %ఖదీూ%, మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందని చెప్పారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టిపెట్టామని తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

వేములవాడ, కవ్వాల్, నల్లమల రిజర్వ్ ఫారెస్ట్, మల్లెల తీర్థం వంటి ప్రాంతాలు ఉన్నాయి' అని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని ఎకో టూరిజం ద్వారా మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు త్వరలో విధి విధానాలు తయారు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్డు లోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఎక్స్పీరియం థీమ్ పార్క్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, మంత్రి జూపల్లి కృష్ణారావు పలువురు పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఎకో టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సమయంలో, ప్రొద్దుటూరులో 25వేల జాతుల మొక్కలు వృక్షాలతో థీమ్ పార్క్ ను 150 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కొద్ది రోజుల్లోనే టూరిజం పాలసీ విధానంలో భాగంగా ఎకో టూరిజం ను విస్తరించేందుకు తగిన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సాధారణంగా ఇంటి పరిసరాల మొక్కలు కొనుగోలు చేసేందుకు గోదావరి జిల్లాలకు వెళుతుంటారని, ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటుచేసిన థీమ్ పార్క్ ఎన్నో అరుదైన మొక్కలను ప్రజలకు చేరువ చేసిందన్నారు.గత ప్రభుత్వ హయాంలో టూరిజం నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఓవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. వికారాబాద్ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని, దావోస్ పర్యటనలో పెట్టుబడులను సాధించినట్లు సీఎం అన్నారు. ఆ పెట్టుబడుల రాకతో వికారాబాద్ ముఖచిత్రం పూర్తిస్థాయిలో మారుతుందన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన రామయ్య అనే రైతు మొక్కలను పరిరక్షించి పద్మశ్రీ అవార్డు అందుకోవడం యావత్ తెలంగాణకు గర్వకారణమన్నారు.రాబోయే రోజుల్లో కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు, అందుకు రైతులు పెంచిన మొక్కలను తగిన రుసుము చెల్లించి తీసుకునే అవకాశం పై ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకృతి వనంగా మార్చడమే తమ ముందున్న లక్ష్యమని, అందుకు ప్రతి విద్యార్థి సహకరించాలన్నారు. తల్లి పేరు మీద ప్రతి విద్యార్థి మొక్క నాటాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



**రేవంత్ కష్టపడుతున్నారు**

తెలంగాణను ఎకో టూరిజం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి శతవిధాలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్డు లోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న ఎక్స్ పీరియం థీమ్ పార్క్ ను నేడు ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మెగాస్టార్ చిరంజీవి కూడా పాల్గొన్నారు."ఎకో టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సమయంలో, ప్రొద్దుటూరులో 25వేల జాతుల మొక్కలు వృక్షాలతో థీమ్ పార్క్ ను 150 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకృతి వనంగా మార్చడమే తమ ముందున్న లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఇక ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. " ఎక్స్ పీరియం పార్కు లోని ప్రతి కార్నర్, ప్రతి వృక్షం చూసి సీఎం గారు ఎంత ముచ్చట పడిపోతున్నారు అంటే అంతా ఇంతా కాదు. ఇది ఎలా చేశారు.. అది ఎలా చేశారు అని అడుగుతున్నారు. నేను కొన్ని అడుగుతున్నాను. ఇది షూటింగ్ కు ఇస్తారా రామ్ దేవ్ అని అడిగితే.. ఇస్తానండీ.. కానీ, ఫస్ట్ షూటింగ్ మీదైతేనే ఇస్తాను అని అన్నాడు. ఆ మాట అన్నారు కదా అని కొత్తగా హీరోయిన్ ను తీసుకొచ్చి ఈ ఎండలో స్టెప్స్ వేయమంటే మాత్రం కష్టం. చలికాలంలో అయితే చేస్తాను అని చెప్పాను.అందుకు ఆయన.. ఈలోపు వర్షాలు పడి ఇంకా పచ్చగా ఉంటాయి.. రెండేళ్లలో ఇదంతా అద్భుతంగా ఉంటుంది.. కంటికి కనువిందుగా ఉంటుంది అని ఆయన చెప్తుంటే నేను ఊహించుకున్నాను.. చాలా అద్భుతంగా ఉంటుంది. అలాగే ఇక్కడ వెడ్డింగ్ ప్లాన్ చేసుకోవచ్చు.. రిసెప్షన్స్ పెట్టుకోవచ్చు.. ఈవెంట్స్ పెట్టుకోవచ్చు. వీటితో పాటు స్కేటింగ్ లాంటివి పెట్టాలనే ప్లాన్స్ ఉన్నాయి.అవన్నీరామ్ దేవ్ చేయగలడు. దానికి ప్రభుత్వం సపోర్ట్ ఉంటుంది. అందుకే సీఎం రేవంత్ రెడ్డి సైతం అన్ని ప్రోగ్రామ్స్ ను పక్కన పెట్టి.. నిన్నటివరకు వేరే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం చేసి కూడా ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. రామ్ దేవ్ మీద, ఈ ప్లేస్ మీద ఎంత నాప్రేమ లేకపోతే ఆయన ఇలా చేస్తారు. ఇలాంటి కార్యక్రమాలను రేవంత్ రెడ్డి ఎంకరేజ్ చేస్తున్నందుకు ఆయనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నాను" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.ఇక చిరంజీవి కెరీర్ విషయానికొస్తే..వాల్తేరు వీరయ్య సినిమా తరువాత ఆయన నటిస్తున్న చిత్రం విశ్వంభర. బింబిసార సినిమాతో డైరెక్టర్ గా పరిచయమైన వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో చిరు సరసన త్రిష నటిస్తోంది. మొట్ట మొదటి సారి యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో చిరు నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్ సినిమాపై అంచనాలను ఆకాశానికి తాకేలా చేశాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే రిలీజ్ కు రెడీ అవుతోంది. మరి ఈ సినిమాతో చిరు ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తేదీలు సమీపిస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షాల మద్దతు సమకూర్చుకోలేకపోతోంది. ఇప్పటికే ఇండియా కూటమిలో భాగస్వామ్యపక్షాలైన సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ వర్గం సహా మరికొన్ని ఇండి కూటమి పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటించాయి. ఇప్పుడు ముస్లిం ఓటర్లలో పట్టున్న 'ఆలిండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్' అధినేత మౌలానా బద్రుద్దీన్ అజ్మల్ కూడా కాంగ్రెస్‌ను కాదని ఆప్ వైపు నిలిచారు. లౌకికవాదుల ఓట్లు చీలకుండా చూడాలని, ఈ క్రమంలో ముస్లిం ఓటర్లంతా కేజ్రీవాల్‌కే ఓటేసి గెలిపించాలని అజ్మల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో సందేశాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇప్పటికే మిత్రపక్షాల్లో ఒక్కొక్క పార్టీ కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతు ప్రకటిస్తుండగా.. మైనారిటీ ఓట్లపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు అజ్మల్ ప్రకటన మరొక శరాఘాతంగా మారింది. దేశంలో పరిస్థితులు అత్యంత సమస్యాత్మకంగా ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సెక్యులర్ ఓట్లను విభజించవద్దని అజ్మల్ వారించారు.

**ద్విముఖ పోరుగా మార్చే వ్యూహం!**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల్లో భారతీయ జనతా పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ కూడా ఉంది. పూర్తిగా పట్టణ ప్రాంత ఓటర్లు ఢిల్లీలో ఒకప్పుడు పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రపక్షాల మద్దతుతో దేశవ్యాప్తంగా కొంత పుంజుకున్న కాంగ్రెస్.. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనైనా గెలుపొంది, తన పూర్వవైభవాన్ని చాటుకోవాలని తహతహలాడింది. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగి గెలుపు కోసం శ్రమిస్తోంది. కాంగ్రెస్ ప్రయత్నాలతో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ముక్కోణపు పోటీగా మారాయి. ముస్లిం మైనారిటీలు, దళిత వర్గాల్లో పట్టున్న కాంగ్రెస్ పార్టీ.. ఆ వర్గాలు ఎక్కువ సంఖ్యలో నివసించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అయితే ఇది పరోక్షంగా భారతీయ జనతా పార్టీకి కలిసొచ్చే అంశంగా మారింది. ముస్లిం మైనారిటీ, దళిత ఓట్లను కాంగ్రెస్ పార్టీ చీల్చితే.. మిగతా ఓట్లలో మెజారిటీ ఓట్లను బీజేపీ కైవసం చేసుకోవడం సులభతరమవుతుంది. ఒకవేళ ఈ వర్గాలు ఆమ్ ఆద్మీ పార్టీ వెంట నిలిస్తే.. బీజేపీ గెలుపు కష్టతరమవుతుంది. ఈ పరిస్థితిని గ్రహించిన ఇండి-కూటమి పార్టీలు.. కాంగ్రెస్ ప్రయత్నాలను బహిరంగంగా విమర్శించకపోయినా.. తమ మద్దతు కేజ్రీవాల్‌కు ప్రకటించి ముక్కోణపు పోటీని కాస్తా ద్విముఖ పోరుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. తద్వారా ఆప్ విజయావకాశాలను దెబ్బతీయకుండా కాపాడాలని చూస్తున్నాయి. అస్సాం నేత బద్రుద్దీన్ అజ్మల్ ప్రకటన ఈ కోవలోనిదేనని అర్థమవుతోంది.

## రేవంత్‌రెడ్డి దృష్టిలో మోసం చేసుడు కూడా చారిత్రాత్మకమే

-మొదటిపేజీ తరువాయి

చూసుకున్నా పావులా వంతు కూడా రుణమాఫీ కాలేదని ఆరోపించారు. కాంగ్రెస్ హామీలపై ఇప్పుడు గ్రామ సభల్లో జనం నిలదీస్తుంటే పాలకుల దగ్గర సమాధానం లేదని చెప్పారు. 'ఎన్నికల ముందు రేవంత్ పెద్దపెద్ద మాటలు చెప్పిండు. అధికారంలోకి రాంగనే ఒకటే సంతకంతో రుణమాఫీ చేస్త అన్నడు. మరె ఇప్పుడు రుణమాఫీ జరిగిందా..? ఏ ఊర్లె గూడా 25 శాతం మందికి గూడా రుణమాఫీ కాలేదు. అసెంబ్లీలో ఇదే విషయమై నిలదీస్తే రేవంత్ రెడ్డి నోరు మెదపలే. ఏ ఊళ్లె అందరికీ రుణమాఫీ అయ్యిందో చూద్దాం పా.. అంటే సప్పుడు చెయ్యలే. అధికారంలోకి రాంగనే రుణమాఫీపై బ్యాంకులోళ్లందరినీ పిలిచి మాట్లాడిండ్రు. రుణమాఫీ కోసం రూ.45,500 కోట్లు కావాలె అని బ్యాంకులోళ్లు చెప్పిండ్రు. వారం రోజులకు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రూ.40 వేల కోట్లు సరిపోతయి అన్నడు. తర్వాత నెలకు రూ.31 వేల కోట్లు సరిపోతయన్నడు. ఆఖరికి జూన్‌లో క్యాబినెట్ మీటింగ్ పెట్టి రూ.26 వేల కోట్లు సరిపోతయని, బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లే కేటాయించిండ్రు. కానీ ఇప్పటికీ రుణమాఫీకి ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.12 వేల కోట్లు కూడా దాటలే. అందుకే అంటున్న 49 వేల కోట్లల్ల పావులా వంతు కూడా రుణమాఫీ కాలేదు' అని కేటీఆర్ అన్నారు. 'ఇప్పుడు గ్రామ సభల్లో అధికారులను రైతులు నిలదీస్తున్నరు. ఏమాయె రుణమాఫీ అంటే సమాధానం లేదు. ఏమాయె ఆరు గ్యారంటీలు అంటే సమాధానం లేదు. కేసీఆర్ బిచ్చమేసినట్టు రూ.10 వేలే ఇస్తున్నడూ.. నేను రూ.15 వేలు ఇస్తా అని రేవంత్ రెడ్డి చెప్పిండు. మరె ఇస్తున్నడా రూ.15 వేలు..? ఆఖరికి రూ.12 వేలు ఇయ్యాలని నిర్ణయం జేసిండ్రు. పైగా అది చారిత్రాత్మక నిర్ణయం అని అంటున్నడు. మోసం చేసుడు గూడా చారిత్రాత్మకమేనా. ఆఖరికి రేషన్ కార్డు ఇయ్యడం కూడా చారిత్రాత్మకమట. ఏడాది నుంచి రాష్ట్రంలో రైతులను, గరీబులను ఈ ప్రభుత్వం చావగొడుతున్నది. రేషన్ కార్డు కావాలంటే దరఖాస్తు.. రైతు భరోసా అంటే దరఖాస్తు.. కులగణన అంటే దరఖాస్తు. ఇప్పుడు రాష్ట్రంలో ఎవరన్నా సంతోషంగా ఉన్నరా అంటే జిరాక్స్ సెంటర్లోల్లే. పెట్టిన దరఖాస్తే మళ్లీమళ్లీ పెట్టి ప్రజలు విసిగిపోతున్నరు' అని కేటీఆర్ చెప్పారు.

**రైతుబంధు కొనసాగిస్తే ఆయననెవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయం**

రాష్ట్రంలో రైతుబంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డిలో ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతుబంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. 'ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్వింటల్‌కు రూ.500 బోనస్ ఇస్తమన్నడు. మరె ఎవరికన్నా బోనస్ పైసలు పడ్డయా..? ఇప్పుడు మాట మార్చి సన్నవడ్లు పండిస్తెనే బోనస్ ఇస్తం అంటున్నరు. ఇగ వ్యవసాయ మంత్రి అయితే సన్నవడ్లకు బోనస్ ఇచ్చుడు బాగుంది, రైతు భరోసా అక్కెరే లేదని రైతులే చెప్తున్నరు అంటున్నడు. ఇప్పుడు ఎన్నికలు ఉన్నయ్ కాబట్టి రైతుభరోసా ఇస్తం అని నాటకమాడుతున్నరు. ఈ నాటకాలను మీరు గమనించాలె. ఎన్నికలు అయిపోంగనే రైతు భరోసా కూడా బందైతది' అని కేటీఆర్ హెచ్చరించారు. 'ఇప్పుడు ఆరోగ్య శ్రీ అంటే వైఎస్ఆర్ యాదికొస్తరు. రైతుబంధు అంటే కేసీఆర్ గుర్తుకొస్తరు. అందుకే రైతుబంధు ఇస్తే కేసీఆర్‌కే పేరు వస్తదని, ఆయనను ఎవరూ దేకరని రేవంత్‌రెడ్డి భయపడుతున్నడు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన విషయాన్ని మీరు ఇక్కడ గమనించాలె. కేసీఆర్ పేరు మోగొద్దంటే రైతుబంధు ఇయ్యొద్దు అన్నది రేవంత్ అభిప్రాయం. రైతుభరోసా పేరుతో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం.. ఇప్పుడు రైతులకు ఒక్కో ఎకరానికి రూ.17,500 బాకీ ఉన్నడు. కాంగ్రెసోళ్లు ఇప్పుడు మళ్లా ఓట్లు అడగడానికి వస్తరు. అప్పుడు ఈ బాకీ డబ్బులు అడుగుండ్రి. రుణమాఫీ ఏమైందని అడుగుండ్రి. ఏమైంది బోనస్ అని అడుగుండ్రి. ఆరుగ్యారంటీలు ఏమైనయని నిలదీయుండ్రి' అని కేటీఆర్ నల్లగొండ రైతులను కోరారు.

## అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు సాగు తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలియ జేశారు. 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అన్నారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది.కాగా సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు.మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుఖా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

## 31 నుండి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో జరుగనున్న విషయం తెలిసిందే. తొలి విడత సమావేశాలు 31 నుంచి మొదలై.. ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. మంగళవారం విడుదలైన పార్లమెంటరీ బులిటెన్ ప్రకారం.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు జనవరి 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967